ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం | 29 జులై, 2025 | పేజీలు :08

సుల్తానాబాద్, గర్రెపల్లి ప్రభుత్వ ఆసుపత్రుల అకస్మిక తనిఖీ

2 లో

రేవంత్‌రెడ్డి పేరుతో వరినాటు ప్రదర్శన

ప్రజాపక్షం/జగిత్యాల: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ఉన్న అభిమానాన్ని చాటుతూ మహిళ కాంగ్రెస్ రాష్ట్రప్ర ధాన కార్యదర్శి తాటిపర్తి శోభారాణి పొలంలో వరి నారుతో చాటి చెప్పి అందరికి ఆదర్శంగా నిలి చారు. శోభారాణి ప్రతిసారి తన పొలంలో కాంగ్రెస్ నేతలైన సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, టిపీసిసి అధ్యక్షు లుగా ఉన్న సమయంలో రేవంత్‌రెడ్డి పేర్లను పొలంలో తానే స్వయంగా

తరువాయి 2లో

పేదలందరికీ సంక్షేమ పథకాలు

ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్

ప్రజాపక్షం/కుంటాల: అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథ కాలను అందజేస్తామని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు.సోమవారం కుంటాల మండలం కేంద్రం రైతు వేదికలోని నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై ఉమ్మడి మండల లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ..కేంద్ర.రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ పథకాలు పేదలకు,అర్హులైన వారికి అందేలా కృషి చేస్తాన న్నారు.గత పదేళ్ళ బీఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డును కూడా పంపిణీ చేయలేదని ఆయన విమర్శించారు.అర్హులైన ప్రతి కుటుంబానికి పథకాలు అందజేసే బాధ్యత ప్రభుత్వానిదేనని,ఎవరూ అధైర్య పడా ల్సిన అవసరం లేదన్నారు.పార్టీ కతీతంగా పేదలందరికీ సంక్షేమ పథ కాలు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు.అనంతరం మండలంలోని దౌనెల్లి గ్రామంలో శివాలయం నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు.అంతరం మొక్కలు నాటారు.గ్రామస్తులు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్‌లు ఆడె కమల్ సింగ్,శ్రీకాంత్,ఎంపీడీవో అల్లాడి వనజ,ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ జుట్టు అశోక్,ఫ్యాక్స్ చైర్మన్ సట్ల గజ్జరాం,డిసిసిబి డైరెక్టర్ తూర్పాటి వెంకటేష్,మాజీ ఎంపీపీ అప్పా గజ్జరాం,మాజీ ఫ్యాక్స్ చైర్మన్ జుట్టు లక్ష్మణ్,నాయకులు జి.వి రమణ రావు,పిప్పెర వెంగల్ రావు,పనుల నవీన్,భోగ గోవర్ధన్,జుట్టు మహేం దర్ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని సంతాన సాఫల్య కేంద్రాలపై తనిఖీలేవీ?

ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి చెంచల మురళి

ప్రజాపక్షం/కరీంనగర్ సిటీ:కరీంనగర్ జిల్లాలో అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన సంతాప సాఫల్య కేంద్రాలపై వైద్యాధికారులు దాడులు చేయాలని కోరుతూ ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి చెంచల మురళి ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సంధర్భంగా ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి చెంచల మురళి మాట్లాడుతూ కరీంనగర్ నగరంలో సంతాన సాఫల్య కేంద్రాలు(ఐవిఎఫ్) విచ్చలవిడిగా పుట్టుకొస్తున్నాయని, కనీస నిబంధనలు పాటించడం లేదన్నారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా పిల్లలు లేని వారిని ఆసరాగా చేసుకుని లక్షలాది రూపాయలు దండుకుంటున్నారన్నారు. లక్షల రూపాయలు పెట్టి ప్రచారం చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. గతంలో మోసపోయిన బాధితులు ఎన్నో రకాల ఆందో ళనలు చేసిన ఘటనలున్నాయని ఆయన తెలిపారు. ప్రామాణికత లేని పునరుత్పత్తి ఫెర్టిలిటీ సంస్థలు నెలకొల్పి ప్రజలను దోచుకుంటున్నారన్నారు. పిల్లలు కలగని దంపతుల నుంచి ఫెర్టి లిటీ కేంద్రాలు లక్షలాది రూపాయలు వసూలు చేస్తూ దోపిడీ చేస్తున్నాయని, వీటిపై వెంటనే ప్రభుత్వం దాడులు చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో హైదరాబాదులో ఈ ఫెర్టి లిటీ కుంభకోణం బయటికి వచ్చిందన్నారు. వెంటనే జిల్లా వైద్యాధికారులు సంతాన సాఫల్య కేంద్రాలపై తనిఖీలు చేసి అనుమతి లేని వాటిని సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

కోడిగుడ్ల సరఫరా టెండర్ల నమోదు చేయాలి 2

7 లోపు ఆన్ లైన్‌లో టెండర్ దాఖలు చేయాలి

జిల్లా స్థాయి కోడి గుడ్ల ప్రాక్యూర్ మెంట్‌పై నిర్వహించిన ప్రీ బిడ్ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

ప్రజావాణితో సమస్యలు పరిష్కారం

కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల : ప్రజావాణితో సమస్యలకు పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి ప్రజల నుంచి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం అర్జీలు స్వీకరించారు. అనంతరం ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణికి మొత్తం 204 దరఖాస్తులు స్వీకరించామని,రెవెన్యూ శాఖకు 69, హౌసింగ్ శాఖకు 48, డీఆర్డీఓకు 28, ఎస్‌డీసీకి 9, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్లకు 8, జిల్లా పంచాయతీ అధికారి 7, జిల్లా విద్యాధికారికి 6, సెస్, జిల్లా ఉపాధి కల్పన శాఖకు నాలుగు చొప్పున, మైన్స్, జిల్లా వైద్యాధికారి, డీసీఎస్ఓ, జిల్లా సంక్షేమ అధికారి, ఎస్ డీఎస్ఎల్ ఆర్, హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి, ఎస్పీఆఫీస్‌కు రెండు చొప్పు న, ఎక్సైజ్ శాఖ, అటవీ శాఖ, ఈఓ ఎస్ ఆర్ ఆర్ టెంపుల్ వేములవాడ, ఎస్ సీ కార్పొరేషన్, సీ పీ ఓ కు ఒకటి చొప్పున వచ్చాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గడ్డం నగేష్, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

25 ఫిర్యాదులు స్వీకరణ

జిల్లా ఎస్పి మహేష్ బి.గితే

ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల : ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యం గా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే అన్నారు. సోమవారం పోలీస్ జిల్లా కార్యవర్గంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించి ఆర్ జీ తాలు నుండి 25 ఫిర్యాదులు స్వీకరించమన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్న ట్లు తెలిపారు. పోలీస్ అధికారులు, సిబ్బంది పో లీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయంజరిగే విధంగా చూడాలన్నారు.ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందన్నారు. గ్రీవెన్స్‌డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామనిఎస్పీ తెలిపారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

ప్రజాపక్షం/గొల్లపల్లి : జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని రాఘవపట్నం గ్రామానికి చెందిన ఒడ్నాల మల్లేశం ,కొలిపాక రాజేశం అనారోగ్యం ఇతర కారణాలతో కొద్ది రోజుల క్రితం మృతి చెందగా వారి ఇరు కుటుంబాలు ఇంటి పెద్ద దిక్కు కోల్పోవడంతో మండల పద్మశాలి సంఘం సభ్యులు అండగా మేమున్నామంటూ వారి ఇరు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకున్నారు. వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి ప్రతి ఒక్కరు తమకు తోచిన విధంగా ఆర్థిక సహకారం అందించి అండగా ఉండాలని వారు కోరారు. చందోలి మాజీ సర్పంచ్ అలిశెట్టి రవీందర్,రాపల్లె మాజీ ఎంపిటిసి కొక్కుల భూమయ్య, మండల పద్మశాలి సంఘం కార్యదర్శి అంకం భూమయ్య, గొల్లపల్లి పట్టణ అధ్యక్షులు చౌట పల్లి తిరుపతి, కోశాధికారి లింబాద్రి, తదితరులు పాల్గొన్నారు.

కోడిగుడ్ల సరఫరా టెండర్ల నమోదు చేయాలి

ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల : రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అంగన్వాడి కేంద్రాలు రెసిడెన్షియల్ విద్యాసంస్థలకు అవసరమైన కోడిగుడ్ల సరఫరా చేసేందుకు నిబంధనలు ప్రకారం టెండర్ దాఖలు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్‌ఝా అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి కోడి గుడ్ల ప్రోక్యూర్ మెంట్ పై నిర్వహించిన ప్రీ బిడ్ సమావేశంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పాల్గొన్నారు. ఒక సంవత్సరం పాటు కోడిగుడ్ల సరఫరా టెండర్ ప్రక్రియ పై జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలు, రెసిడెన్షియల్ విద్యాసంస్థలకు (ఎస్సి,ఎస్టీ, బీసి, మైనారిటీ కేజీబీవీ....)మధ్యాహ్న భో జన పథకం మినహాయించి ఒక సంవత్సరం పాటు అవసరమైన కోడి గుడ్లు ప్రమాణాల ప్రకారం సరఫరా చేసేందుకు టెండర్ ప్రక్రియ నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.కోడి గుడ్ల సరఫరా టెండర్ ను దాఖలు చేయాలంటే తెలంగాణలోని కోళ్ల ఫారం గల పౌల్ట్రీ రైతులు గత 3 సంవత్సరాల ఓనర్‌షిప్ (202–25) చూపించే టెండర్లలో పాల్గొనే అవకాశం ఉంటుందని, లీజ్ కోళ్ల ఫారంకు అర్హత లేదని, ఆగ్ మార్క్ సర్టిఫికేషన్ ఉండాలని, ఒక కోళ్ల ఫారం 8 జిల్లాల వరకు దరఖాస్తు చేసుకోవచ్చని, టెండర్ డాక్యుమెంట్ లో ఉన్న గుడ్లలో కనీసం 40 శాతం వరకు సొంతంగా కోళ్ల ఫారం నుంచి ఉత్పత్తి చేయాలని మిగిలినవి పౌల్ట్రీ రైతుల నుంచి జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి సర్టిఫికేషన్‌తో టై అప్ చేసుకోవచ్చని అన్నారు. టెండర్ దాఖలు చేసే పౌల్ట్రీ రైతులకు గత మూడు సంవత్సరాలలో ఒక సంవత్సరంలో ఐదు కోట్ల రూపాయల విలువగల గుడ్లు సరఫరా చేసిన అనుభవం ఉండాలని, వార్షిక టర్న్ ఓవర్ 4కోట్ల పైగా ఉండాలని, అవసరమైన లైసెన్సులు ఉండాలని అన్నారు. జి ల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి రాజ మనోహర్ రావు, జిల్లా విద్యాధికారి వినోద్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ రాజం, ఆయా విద్యాలయాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

సుల్తానాబాద్, గర్రెపల్లి ప్రభుత్వ ఆసుపత్రుల ఆకస్మిక తనిఖీ

ప్రజాపక్షం/సుల్తానాబాద్ : సోమవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రితో పాటు గర్రెపల్లి గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డా. బి.రవీంద్ర నాయక్ ఆకస్మిక తనిఖీ చేశారు. తనికెల్లో భాగంగా సీజనల్ వ్యాధుల నివారణకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ తీసుకున్న సంసిద్ధతను పరిశీలించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి,ప్రోగ్రాం అధికారులకు సమీక్షా సమావేశం నిర్వహించారు.సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకున్న సంసిద్ధత కార్య క్రమం ల పై సంతృప్తి వ్యక్తపరిచారు అని జిల్లా వైద్యాధికారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గర్రేపల్లి ని సందర్శించారు. రోగులకు అందిస్తున్న సేవలను, వివిధ విభాగాలను పరిశీలించారు.ఈ సందర్భంగా సిబ్బంది ని ఉద్దేశించి థియరీ జ్ఞానం వుంటే సరిపోదు ప్రాక్టికల్ జ్ఞానం ను పెంపొందించు కోవాలి అని అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జి అన్నా ప్రసన్న కుమారి, ప్రోగ్రామ్ అధికారులు డా.రాజ మౌళి, డా. వాణి శ్రీ, డా. సుధాకర్ రెడ్డి, డా. కిరణ్ కుమార్ నాతో పాటు తదితరులు పాల్గొన్నారు.

భక్తుల ప్రాణాలు కాపాడాలి

వెంటనే స్నేక్ క్యాచర్లను నియమించాలి

గడప కిషోర్ రావు డిమాండ్

ప్రజాపక్షం/ వేములవాడ: దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో భక్తులు భయభ్రాంతులకు గురవుతున్నారు. వర్షాకాలం ప్రారంభమైన తర్వాత ఆలయ పరిసరాల్లో పాములు తరచుగా సంచరిస్తున్నాయి. భీమేశ్వరాలయం, పార్వతి పురం, భీమేశ్వర సదన్, లడ్డు కౌంటర్, పి.ఆర్.ఓ. కార్యాలయం, గోశాల వద్ద పాములు కనిపిస్తున్నాయని విశ్వహిందూ పరిషత్ ప్రతినిధి గడప కిషోర్ రావు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. భక్తులు, ఆలయ సిబ్బంది ప్రాణాలకు ముప్పు ఏర్పడే అవకాశం ఉంది. చిన్న నిర్లక్ష్యంతోనే ప్రమాదకర సంఘటనలు చోటు చేసుకునే అవకాశం ఉంటుంది. కాబట్టి వెంటనే స్నేక్ క్యాచర్లను నియమించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు.గత కొన్ని రోజులుగా ఆలయ ప్రాంగణంలో పాములు సంచరిస్తున్న వీడియోలు, ఫోటోలు కూడా సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయని దీనివల్ల భక్తుల్లో ఆందోళన మరింత పెరిగిందన్నారు. వేలాదిమంది భక్తులు ప్రతిరోజు ఆలయాన్ని సందర్శిస్తుండగా వారి భద్రతను నిర్లక్ష్యం చేయడం తగదని ఆయన మండిపడ్డారు.అంతేకాకుండా, ఆలయ పరిసర ప్రాంతాల్లో క్రమం తప్పకుండా పురుగుమందులు చల్లడం, గడ్డి పొదలను తొలగించడం, రాత్రి వేళల్లో సిబ్బంది పర్యవేక్షణ పెంచడం వంటి చర్యలు కూడా తప్పనిసరిగా చేపట్టాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రస్థాయి జూడో పోటీలకు ప్యారడైజ్ విద్యార్థి ఎంపిక

ప్రజాపక్షం/కొత్తపల్లి:కొత్తపల్లి మండలంలోని రేకుర్తి ప్యారడైజ్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న బి.అవంత్ నాయక్ రాష్ట్రస్థాయి జూడో పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల చైర్మన్ పి.ఫాతిమా రెడ్డి తెలిపారు. కరీంనగర్‌లోని ప్రాంతీయ క్రీడా పాఠశాలలో ఆదివారం జరిగిన జిల్లా స్థాయి జూడో సబ్ జూనియర్ స్థాయి పోటీలలో అద్భుతంగా రాణించి వచ్చే నెలలో వరంగల్‌లో జరుగు రాష్ట్రస్థాయి పోటీలలో కరీంనగర్ జట్టు నుంచి ప్రాతినిధ్యం వహించనున్నాడని చైర్మన్ తెలిపారు. ఈ సంఘర్భంగా సోమవారం పాఠశాలలో అభినందన సభ నిర్వహించి అభినందించారు. ఈ సంఘర్భంగా పాఠశాల చైర్మన్ మాట్లాడుతూ ఆత్మవిశ్వాసానికి జూడో క్రీడ ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టి.వసంత, వైస్ ప్రిన్సిపాల్ మధు, ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

రేవంత్‌రెడ్డి పేరుతో వరినాటు ప్రదర్శన

(మొదటి పేజీ తరువాయి)

వరి నారుతో రాస్తు కాంగ్రెస్ పార్టీలోని నాయకులపై ఉన్న అభిమానాన్ని వినూత్న రీతిలో చాటుకున్నారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం బతికేపల్లి మాజీసర్పంచ్, పెగడపల్లి మాజీ జడ్పీటిసి , రాష్ట్రమహిళ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తాటిపర్తి శోభారాణి సోమవారం వ్యవసాయ పోలంలో వరినాట్లు వేస్తుండగా తన ఆలోచనకు పదునుపెట్టి ప్రతి ఏడు లాగానే ఈ సారి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేరును వరినారుతో ప్రదర్శించి రైతుల పక్షపాతి సీఎం అని చాటిచెప్పే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ తెలంగాణలో ఏడాదిన్నర క్రితం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన పిదప మహిళలకు ఉచిత బస్సు, నూతన ఉద్యోగాల నియమకాలు, రైతులకు 2లక్షల రుణమాఫీ, 200యూనిట్లవరకుఉచిత కరెంట్ అన్ని వర్గాల సంక్షేమానికి పాటుపడుతున్నారని పేర్కొన్నారు. శోభారాణిని కాంగ్రెస్ శ్రేణులతో పాటు,ప్రజలునేటిజన్లు అభినందించారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

ప్రజాపక్షం/గొల్లపల్లి : పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి పేకాట ఆడుతున్న ఆరుగురు ని పట్టుకున్నారు .ఈ ఘటన జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని శ్రీరాములపల్లి గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది .స్థానిక ఎస్సై కృష్ణమోహన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పేకాట ఆడుతున్న సమాచారంతో తన సిబ్బందితో కలిసి పేకాట స్థావరంపై దాడి చేసి ఆరుగురు పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకొని నిందితుల నుంచి రూ. 7380 నగదు ,నాలుగు సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు .వీటిని సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత పేకాట , ఆన్లైన్ గేమ్ ఆడుతూ యువత భవిష్యత్తు జీవితాలను పాడు చేసుకోవద్దని సూచించారు . మండలంలోని గ్రామాలలో పేకాటలకు పాడిపడితే వారి సమాచారం పోలీసులకు ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని ఎస్సై తెలిపారు.

సమస్యలు దృష్టికి తీసుకురండి..

ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్

ప్రజాపక్షం / మల్లాపూర్ : వర్షా భావ పరిస్థితులతో పాటు ఇతర ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని పరిష్కరించడంలో ముందుంటానని స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం మల్లాపూర్ ముత్యంపేట, రాఘవపేట, ఓబులాపూర్, దామరాజ్ పల్లి, వాల్గొండ, గొర్రెపల్లి, వివిరావుపేట, రేగుంట, సాతారం, గుండంపల్లి, సిరిపూర్, కుస్తాపూర్, రత్నాపూర్ గ్రామంలోని లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి , సిఎంఆర్ఎఫ్,షాదీ ముబారక్ చెక్కులను గ్రామాల్లో పర్యటించి నేరుగా లబ్ధిదారులకు ఇంటింటా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ కదుర్ల నర్సయ్య, మాజీ వైస్ ఎంపిపి గౌరు నరేష్, సీనియర్ నాయకులు డీలర్ మల్లయ్య, కాటిపెల్లి ఆదిరెడ్డి, నాయకులు ద్యాగ గంగారెడ్డి, శరత్, రవికుమార్, చిట్యాల లక్ష్మణ్, బండి లింగస్వామి గౌడ్, చింతల రమేష్, వివిధ గ్రామాల బిఆర్ఎస్ కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు ఉన్నారు.

జాతీయ కార్మిక సదస్సుకు జిల్లా నాయకులు

ప్రజాపక్షం/గొల్లపల్లి : స్విట్జర్లాండ్ లోని జెనీవా కేంద్రంగా పని చేసే బిల్డింగ్ అండ్ వుడ్ వర్కర్స్ ఇంటర్నేషనల్ (బిడబ్ల్యూఐ) అనే అంతర్జాతీయ కార్మిక సంఘాల సమాఖ్య భారత విభాగం అనుబంధ సంఘాల వార్షిక సమావేశానికి జగిత్యాల కేంద్రంగా పని చేస్తున్న ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ కు ఈనెల 29 నుంచి 31 వరకు ఉత్తర్ ప్రదేశ్ లోని ఆగ్రాలో జరిగే డిడబ్ల్యూఐ నేషనల్ విమెన్స్ కమిటీ సమావేశానికి హాజరు కావలసిందిగా ఆహ్వానం అందింది .ఈ సందర్భంగా ఉత్తర్ ప్రదేశ్ లోని ఆగ్రాలో జరిగే బిడబ్ల్యూఐ నేషనల్ విమెన్స్ కమిటీ సమావేశానికి అడువాల జ్యోతి, ఇండియన్ అఫిలియేట్స్ కౌన్సిల్ సమావేశానికి సైండ్ల రాజిరెడ్డి లు ప్రవాసి మిత్ర ప్రతినిధులుగా పాల్గొంటారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాపక్షం/సుల్తానాబాద్ : సోమవారం గర్రెపల్లి గ్రామంలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. క్లబ్ అధ్యక్షుడు జూపల్లి తిరుమల్ రావు లయన్స్ క్లబ్ ప్రతినిధుల సహకారంతో క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేదలకు సేవ చేయాలనే సంకల్పంతో గత వారం రోజుల నుండి గర్రెపల్లి పరిసర గ్రామాలలో స్వయంగా తిరగడమే కాక, ప్రతి గ్రామంలో డప్పు చాటింపు వేసి ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం కావడానికి ఎంతో కృషి చేశారు. రేకుర్తి కంటి ఆసుపత్రి సహకారంతో ఆస్పత్రి టెక్నీషియన్ ప్రభాకర్ 230 మందికి కంటి పరీక్షలు నిర్వహించి,అందులో 39 మంది రోగులను కంటి ఆపరేషన్ కొరకు ఎంపిక చేసి ఉచిత రవాణా, భోజన సదుపాయం కల్పించి కరీంనగర్ లోని రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు, స్థానిక ఎంపీడీవో దివ్య దర్శన్ రావు, మాజీ ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహనను పెంచుకోవడానికి ఈ ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. సర్వేంద్రియానం నయనం ప్రధానం శరీరం లోని కళ్ళు అతి ముఖ్యమైనవని, కంటి సమస్యలను ఏమాత్రం అశ్రద్ధ చేయకుండా, డాక్టర్ల సలహాలు, సూచనలు తీసుకుని జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా శిబిరంలో పాల్గొన్న రోగులతో పాటు స్థానిక ప్రజలు లయన్స్ క్లబ్ సేవలను అభినందిస్తూ.. కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు జూపల్లి తిరుమల్ రావు, స్థానిక ఎంపీడీవో దివ్య దర్శన్ రావు, 320జి జి.ఈ.టి మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ వలస నీలయ్య, జిల్లా కోఆర్డినేటర్లు మాటేటి శ్రీనివాస్, జూలూరి అశోక్, పూర్వ అధ్యక్షులు గజబింకార్ జగన్, దీకొండ భూమేష్ సభ్యులు పూసాల సాంబమూర్తి, తమ్మనవేణి సతీష్, పిట్టల వెంకటేశం, ఆడెపు సదానందం, నాగమల్ల ప్రశాంత్, చకిలం వెంకటేశ్వర్లు, ఏనుగు నరేందర్ రెడ్డి, కన్న రమేష్ గౌడ్, ఆసంపల్లి శ్రీను స్థానిక నాయకులు పడాల అజయ్ గౌడ్, కల్లపల్లి జానీ, పులి వెంకటేశం, సమీన్ల శ్రీనివాస్ రావు, కొమురవెల్లి చక్రధర్ వెంకన్న పటేల్, సత్యనారాయణ రావు, ఆసరి రాజయ్య, మొలుగూరి అంజయ్య గౌడ్, దాసరి రమణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి లచ్చయ్య పాల్గొన్నారు.

రైతు కూలీలకు రెయిన్ సేఫ్టీ కవర్స్(కుంచెలు) అందజేత

ప్రజాపక్షం/సుల్తానాబాద్ : గర్రెపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్, సుల్తానాబాద్ జడ్పీటీసీ ఆశావహ అభ్యర్థి పడాల అజయ్ మండల వ్యాప్తంగా ఉన్న రైతు కూలీలకు 3000ల రేన్‌సేఫ్టీ కవర్స్ (కుంచెలు)ను తన సొంత ఖర్చులతో సమకూర్చారు. సుల్తానాబాద్ మండల వ్యాప్తంగా ఉన్న 27 గ్రామాల రైతులకు, రైతు కూలీలకు వర్షా కాలంలో వర్షం లో పనిచేసేటప్పుడు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు రైన్ సేఫ్టీ కవర్స్ ను సమకూర్చడం జరిగిందని అన్నారు. సోమవారం గర్రెపల్లి గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి మహిళ రైతు కూలీలకు కవర్స్ అందజేయడం జరిగిందని తెలిపారు. మండల వ్యాప్తంగా ఉన్న మిగతా గ్రామాలలో కూడా స్థానిక నాయకులతో కలిసి ప్రతి ఒక్క రైతు కూలీలకు కుంచెలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. రైతుల కష్టాన్ని గ్రహించి వారికి ఉచితంగా కుంచెలు పంపిణీ చేసిన పడాల అజయ్ గౌడ్ ను పలువురు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సేవా కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ సందీప్ రావు, సింగిల్ విండో మాజీ చైర్మన్ జానీ, మాజీ సర్పంచ్ లు రాజన్న, సత్తన్న , సింగల్ విండో డైరెక్టర్ వెంకన్న పటేల్, సుధాకర్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు తిరుమల రావు, చక్రధర్, మాజీ ఎంపీటీసీ భూమేష్, పులి వెంకటేశం గ్రామీణ ఉపాధి హామీ రైతులు పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

జాతీయ కార్మిక సదస్సుకు జగిత్యాల నాయకులు

ప్రజాపక్షం/జగిత్యాలటౌన్: స్విట్జర్లాండ్‌లోని జెనీవా కేంద్రంగా పనిచేసే బిల్డింగ్ అండ్ వుడ్ వర్కర్స్ ఇంటర్నేషనల్ అనే అంతర్జాతీయ కార్మిక సంఘాల సమాఖ్య భారత విభాగం అనుబంధ సంఘాల వార్షిక సమావేశానికి జగిత్యాల కేంద్రంగా పనిచేస్తున్న ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్‌కు ఆహ్వానం జరిగింది. 29 నుంచి 31 వరకు ఉత్తరప్రదేశ్ లోని ఆగ్రాలో జరిగే బిడబ్ల్యూఐ నేషనల్ వి మెన్స్ కమిటీ సమావేశానికి ఆడువాల జ్యోతి, ఇండియన్ ఆఫిలియేట్స్ కౌన్సిల్ సమావేశానికి సైండ్ల రాజిరెడ్డిలుప్రవాసిమిత్రప్రతినిధులుగాపాల్గొంటారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ

ప్రజాపక్షం/పెద్దపల్లి : సోమవారం రోజున ప్రగతిశీల యువజన సంఘం (పీ వై ఎల్) పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ఉద్యోగ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని, వైద్య సౌకర్యాలను మెరుగుపర చాలని అన్ని రకాల మందులను ప్రజలకు అందుబాటులో ఉంచాలని కోరుతూ జిల్లా కలక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కాస్పేట ధర్మేందర్ ఆరు ముళ్ళ తిరుపతి లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రిల దోపిడి రోజు రోజుకు రెట్టింపు అవుతుందనీ ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్స్ అక్రమ సంపాదనే లక్ష్యంగా గ్రామాలలో తమ ఏజెంట్లను ఏర్పాటు చేసుకొని ప్రజలను నిలువునా దోపిడీ చేస్తున్నా యన్నారు.ప్రైవేటు దోపిడీని అరికట్టే విధంగా తగిన చర్యలు చేపట్టాలనీ ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ వైద్యంఉండాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలనీ డాక్టర్లను ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలనీ. ప్రభుత్వ వైద్య వ్యవస్థను పటిష్ట పరచాలనీ. ప్రభుత్వ వైద్యశాలలలో సౌకర్యాలను మెరుగుపరచాలనీ అన్ని రకాల మందులను, అన్ని రకాల పరీక్షలను నిత్యం అందుబాటులో ఉంచి పేద ప్రజలకు వైద్య సౌకర్యాలు అందించాలన్నారు. వర్షాల కారణంగా గ్రామాలలో ప్రబలుతున్న విష జ్వరాల వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారనీ. గ్రామాల ప్రజలకు వైద్య సౌకర్యాలు,అన్ని రకాల మందులు,పరీక్షలు అందుబాటులో ఉంచి వైద్య సౌకర్యాలు అందించాలనీ అందుకు ప్రభుత్వం గ్రామాల ప్రజలను అనారోగ్యాల బారి నుండి కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం జిల్లా నాయకులు బొంతు ఆనంద్, తిర్రి బాలకృష్ణ,ఈదునూరి బాబు, నల్ల తీగల రమేష్ ,ప్రేమ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోవాలి

మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

ప్రజాపక్షం/ముత్తారం : టైమ్ న్యూరో కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో డాక్టర్ విక్రాంత్ సింగ్ ఎండీ స్వయంగా అగస్టు 03 వ తేదీన కరీంనగర్‌లో నిర్వహించే ఫ్రీ హెల్త్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ కోరారు. నరాల బలహీనతతో బాధపడేవారికి ఈ క్యాంపు ద్వారా లైఫ్‌లాంగ్ హెల్త్ కార్డు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. హెల్త్ కార్డు ద్వారా వచ్చే వారికి ఫీజులో రాయితీతో పాటు డాక్టర్ స్వయంగా వైద్యసేవలు అందిస్తారని, అలాగే వైద్యపరీక్షలు, మందుల్లో రాయితీ ఉంటుందన్నారు. డాక్టర్ విక్రాంత్ సింగ్ తాత మహవీర్ సింగ్ ముత్తారం మండలం పారుపల్లిలో ఉపాధ్యాయుడిగా పని చేశారని, ఈక్రమంలో ఈ ప్రాంతం ఉన్న మమకారంతో ఈ హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ ప్రాంత ప్రజలు ఈ హెల్త్ క్యాంపులో పాల్గొని ఉచితంగా పరీక్షలతో పాటు మందులు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

ఎరువుల దుకాణాల తనిఖీ

ప్రజాపక్షం/ముత్తారం : రైతులకు అందుబాటులో 135 టన్నుల యూరియా అందుబాటులో ఉన్నట్లు మండల వ్యవసాయ అధికారి అనూష తెలిపారు. సోమవారం పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఎరువుల దుకాణాలలో తనిఖీలు నిర్వహించి, స్టాక్ వివరాలు రికార్డులను పరిశీలించడం జరిగింది. ప్రస్తుతం మండలంలో 135 టన్నుల యూరియా అందుబాటులో ఉన్నట్లు ఆమె తెలిపారు. ఎరువుల డీలర్లు అందరూ కూడా విక్రయాలు ఈ పాస్ మిషన్ ద్వారా మాత్రమే చేయాలని సూచించడం జరిగింది. అదేవిధంగా రైతులు ప్రస్తుతం అవసరం మేరకు మాత్రమే యూరియాను కొనుగోలు చేయాలని ముందుగానే ఎక్కువ కొనుగోలు చేసి నిల్వ చేసుకోవాల్సిన అవసరం లేదు అని రైతులకు సూచించారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి

ప్రజాపక్షం/చొప్పదండి: పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని కొండగట్టు ఉత్సవ కమిటీ చైర్మన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా సబ్బండ వర్గాలకు ప్రజా ప్రభుత్వ అండ కార్యక్రమంలో భాగంగా మండలంలోని భూపాలపట్నం గ్రామంలో గ్రామ ఇంచార్జి పెరుమాండ్ల గంగయ్య గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు మాచర్ల అజయ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ జెండా ఆవిష్కరించి గ్రామంలో ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేదల సంక్షేమమే లక్ష్యంగా పని చేయడంతో పాటు రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ రాజ్యం దిశగా పరిపాలన సాగిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ, మాజీ వైస్ ఎంపిపి మునిగాల విజయలక్ష్మి చందు, మాజీ సర్పంచులు మునిగాల సుధాకర్ గౌడ్, తోడేటి దేవిడ్, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, పాల్గొన్నారు.

ఎమ్మెల్యే విజ్ఞన్న రైతుల పక్షపాతి

ప్రజాపక్షం/సుల్తానాబాద్ : పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు రైతుల పక్షపాతి అని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎమ్మెల్యే విజయ రమణారావుకు అత్యంత సన్నిహితుడు జూపల్లి తిరుమలరావు అన్నారు. గర్రెపల్లి గ్రామంలో గల ది విశాల సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో చుట్టుపక్కన ఉన్న 9 గ్రామాలలో ఉన్న రైతులకు సరిపడా యూరియా పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు సహకారంతో అందుబాటులో ఉంది అని తిరుమల్ రావు తెలిపారు. సోమవారం గర్రెపల్లి గ్రామంలో గల విశాల సహకార పరపతి సంఘం ను తిరుమలరావు సందర్శించారు. కార్యక్రమంలో భాగంగా యూరియా బస్తాల కోసం వచ్చిన రైతులతో తిరుమల్ రావు మాట్లాడుతూ పూర్తిస్థాయిలో సీజన్ కు సరిపడా యూరియా అందుబాటులో ఉంది అని తెలిపారు. కావాలనే ఇతర పార్టీలకు చెందిన కొందరు వ్యక్తులు అసత్యపు ప్రచారాలు చేస్తూ భబ్బం గడుపుతున్నారని వాటిని రైతులు ఎవరు నమ్మకూడదని అన్నారు. విస్తారంగా వర్షాలు కురవడంతో గ్రామాలలో వరి నాట్లు జోరందుకున్నాయని దీంతో గర్రెపల్లి గ్రామమే కాక చుట్టుపక్కల గ్రామాల రైతులకు యూరియా నిల్వలు అందుబాటులో ఉండేలా చూడాలని జూపల్లి తిరుమల్ రావు ఎమ్మెల్యే విజయ రమణారావుకు విన్నవించగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే విజయ రమణారావు అధికారులతో మాట్లాడి దాదాపు 200 మెట్రిక్ టన్నుల యూరియాను వెంటనే సహకార సంఘానికి పంపించి రైతులకు అందుబాటులో ఉండే విధంగా చూశారు అని తిరుమల్ రావు తెలిపారు.. గర్రెపల్లి గ్రామ రైతులే కాక చుట్టుపక్కల గ్రామాల రైతుల పక్షాన ఎమ్మెల్యే విజయరమణారావుకు తిరుమలరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

అధికారిక బాధ్యతలు బదలాయింపు..

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :మండలంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో రాజన్నసిరిసిల్లాలో పనిచేస్తున్న డాక్టర్ రఘు(సివిల్ అసిస్టెంట్ సర్జన్) మెడికల్ సుపరింటెండెంట్ పూర్తి భాద్యతలు తీసుకున్నారు.డీడీఓ గా డాక్టర్ అజయ్‌కుమార్ సివిల్ సర్జన్ స్పెషలిస్టు ఇంచార్జీ మెడికల్ సుపరిండెంట్‌గా భాద్యతలు నిర్వర్తిస్తున్నారు.డాక్టర్ ప్రదీప్‌కుమార్ పూర్తి భాత్యతలను కంప్యూట్ ట్రాన్స్ పార్మ్ సర్టిఫైడ్‌ను అందించారు.కార్యక్రమంలో భాగంగా డాక్టర్ బాబు,సివిల్ సర్జన్,జనరల్ ఆరోగ్య సిబ్బంది వారికి అభినందనలు తెలిపారు.

ఎరువుల అక్రమ అమ్మకాలు లేకుండా చూడాలి

జగిత్యాల జిల్లా ప్రత్యేక అధికారి సర్ఫరాజ్ అహ్మద్

ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ : జగిత్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంను జగిత్యాల జిల్లా ప్రత్యేక అధికారి సర్ఫరాజ్ అహ్మద్ సోమవారం రోజున ఆకస్మిక తనిఖీ చేశారు. జగిత్యాల మండల కేంద్రంలోని ప్యాక్స్ పరిధిలోని ఎరువులు దుకానాన్ని తనికి చేసిన ప్రత్యేక జిల్లా ప్రత్యేక అధికారి రసాయన ఎరువులను పలు రిజిస్టర్ లని, స్టాక్ బోర్డ్ మరియు నిల్వలను తనికి చేయడం జరిగింది. ప్రస్తుత పరిస్థితుల్లో అందుబాటులో గల ఎరువుల మోతాదు మరియు రైతుల యొక్క అవసర మోతాదును అడిగి తెలుసుకున్నారు. అక్రమ నిలవలకి అమ్మకాలకి పాటు పడకుండా క్రింది సూచనలు పాటించాలన్నారు. రైతులకు అమ్మునటువంటి ఎరువులు ఎలాంటి కల్తీలకు పాలు పడకుండా ఉండాలని, ఎం.ఆర్.పి ధరలకు మించి ఎరువులను అమ్మకూడదని, ఎరువుల అమ్మకాలని తప్పనిసరిగా ఈ పాస్ లో తప్పనిసరిగా నమోదు చేయాలి. ప్రత్యామ్నాయ ద్రవరూప రసాయన ఎరువులు అయినా నానో డిఎపి, నానో యూరియా, వంటి విఇసుకతో కలిపి కానీ నేరుగా కానీ ఉపయోగపడే రీతిలో వరి ఇతర పంటలలో ఉపయోగించే విధంగా రైతులను ప్రోత్సహించాలి. సాగుకు సరిపడ మోతాదులో మాత్రమే ఎరువులు అమ్మాలి. ఎం.ఓ.పి కి ప్రత్యామ్నాయంగా సూపర్ పొటాష్ కూడా రైతులకు అందజేయాలని తెలియజేయలన్నారు. ఈ తనిఖీలో భాగంగా జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ లత, జిల్లా వ్యవసాయ అధికారి వి. భాస్కర్, జిల్లా కో ఆపరేటివ్ అధికారి మనోజ్ కుమార్, మండల వ్యవసాయ అధికారి బి.వినీల, వ్యవసాయ విస్తరణ అధికారి డి.నాగరాజు, ప్యాక్స్ సీఈఓ వేణు మరియు ప్యాక్స్ సిబ్బంది పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల కోసం సిద్ధంగా ఉండాలి

బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

ప్రజాపక్షం/కొత్తపల్లి: స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని, మండలంలోని నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం కొత్తపల్లి, కరీంనగర్ రూరల్ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికలపై ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా కృష్ణారెడ్డి హా జరై మాట్లాడుతూ మండలంలో పార్టీ విజయం కొరకు నాయకులు, కార్యకర్తలు తగిన కార్యచరణతో ముందుకు కొనసాగాలన్నారు. మండల అధ్యక్షుడు కుంట తిరుపతి, శక్తి కేంద్ర ఇంచార్జిలు కడార్ల రతన్ కుమార్, వేముల అనిల్ కుమార్, కోమటిరెడ్డి అంజన్ కుమార్, సో మినేని కర్ణాకర్, గుడిసెల రంజిత్ కుమార్, పోర్తి అనిల్ కుమార్, బోనాల నరేష్, కడారిశ్రీనివాస్, తదితరులున్నారు.

బిసి రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో పొందుపరచాలి

కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్

ప్రజాపక్షం/కొత్తపల్లి : బిసి రిజర్వేషన్లను తొమ్మదివ షెడ్యూల్‌లో పొందుపరచాలని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ డిమాండ్ చేశారు. కొత్తపల్లి మండలంలోని రేకుర్తి శ్రీలక్ష్మినర్సింహ స్వామి దేవాలయాన్ని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బిజెపి మోసాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఈ రెండు పార్టీల మద్య బిసిల మనోభావాలు నలిగిపోతున్నాయన్నారు. 42 శాతం బిసి రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డికి చిత్త శుద్ది ఉంటే ఢిల్లీలో తిష్టవేసి 9వ షెడ్యూల్‌లో 42 శాతం బిసి రిజర్వేషన్‌ను పొందుపరచాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో తిష్టవేసి సాదించుకునే వరకు ఉద్యమించాలని, అందుకు తాము అండగా ఉంటామన్నారు. అఖిలపక్ష కమిటీతో కేంద్రంలో ఒప్పించుకోవాలన్నారు. దీన్ని పాలకులు విస్మరించారన్నారు. కెసిఆర్ పాలనలో రూ.25 లక్షల వ్యయంతో అభివృద్ది చేశామన్నారు.

బిఆర్ఎస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం

ప్రజాపక్షం/గొల్లపల్లి : జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని గుంజపడుగు గ్రామంలో మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు బి ఆర్ ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించి ,పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలతో పార్టీ మండల అధ్యక్షులు గోస్కుల జలంధర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అమలు కాని అబద్ధపు హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలను నట్టేట ముంచిందని విమర్శించారు. గత ప్రభుత్వంలో కెసిఆర్ పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టిన రైతుల కోసం 24 గంటల ఉచిత కరెంటు ,పల్లె ప్రకృతి వనాలు ,స్మశాన వాటికలు ,సిసి రోడ్లు ,డ్రైనేజీలు ,తాగునీటి కోసం మిషన్ భగీరథ ,ఇలా అనేక పథకాలు ప్రవేశపెడితే కాంగ్రెస్ సర్కారు వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందని మండిపడ్డారు .ఈ కార్యక్రమంలో మండల నాయకులు నక్క శంకర్, వెంకట మాధవ రావు, బొల్లం రమేష్, ఆవుల సత్యం, కాంపల్లి హన్మండ్లు, నేరెళ్ల గంగారెడ్డి, బలభక్తుల కిషన్, యూత్ అధ్యక్షులు చెవుల రవీందర్, బోయబోతు గంగాధర్, ఎర్రవేణి రమేష్, అలిశెట్టి రవీందర్, కందుకూరి సత్తన్న,నల్ల శ్యామ్,రవీందర్ రావు,అంజి, తదితరులు పాల్గొన్నారు.

బాలికల గురుకులాన్ని సందర్శించిన మండల విద్యాధికారి

ప్రజాపక్షం/చొప్పదండి: చొప్పదండి పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల పాఠశాలను మండల విద్యాధికారి పి.మోహన్ శుక్రవారం సందర్శించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోమవారం ఉదయం బాలికల గురుకులాన్ని ఆయన సందర్శించారు. వంటగదిని క్షుణ్ణంగా తనిఖీ చేసి కూరగాయలను పరిశీలించారు. తరగదులను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. గురుకులంలో అందిస్తున్న బోజన వసతులను విద్యార్థులను అడిగితే విద్యార్థులు బోజన వసతులు బాగున్నాయని తెలిపారు. మోహన్ మాట్లాడుతూ విద్యార్థులు తప్పకుండా పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. గురుకుల ప్రిన్సిపాల్ ఎల్.స్వాతి, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారం సత్వరమే పూర్తి చేయాలి

అదనపు కలెక్టర్ డి.వేణు

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని,ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా *అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.గోదావరిఖని ఎన్టీఆర్ నగర్ కు చెందిన సామాజిక కార్యకర్త బి. వంశీ కృష్ణ గోదావరిఖనిలో గల్లీకి ఒక్క బెల్టు షాపు కొనసాగుతుందని, ఆర్టిఐ లో తనకు తప్పుడు సమాచారం అందించారని,మున్సిపల్ కార్పొరేషన్ పర్యాటక కేంద్రాలు పర్మిట్ రూమ్ లు ఉండకూడదు అనే ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా రామగుండం కార్పొరేషన్ పెద్దపల్లి మంథని సుల్తానాబాద్ మున్సిపాలిటీలో వైన్ షాపులకు అనుబంధంగా భారీ విస్తీర్ణంలో పర్మిట్ రూములు ఏర్పాటు చేశారని, బెల్ట్ షాప్ లోను నిర్మూలించడంతోపాటు తప్పుడు సమాచారం అందించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా అభ్యారి శాఖ అధికారి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. రామగుండం నగరం ఇందిరానగర్ కు చెందిన కల్లూరు వెంకటి తనకు తన ఇద్దరు ఆడపిల్లలు పట్టించుకోవడం లేదని, తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పెద్దపల్లి ఆర్డీవోకు రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి పట్టణానికి చెందిన బృందావన్ కాలనీ వాసులు తమ నివాసాల సమీపంలో ఉన్న రైస్ మిల్స్ బూడిద దుర్వాసన వెదజల్లే పొగను వ్యర్థ జలాలను నిర్లక్ష్యంగా విడుదల చేస్తున్నాయని, దీనివల్ల బృందావన్ కాలనీలో నివసించే ప్రజలు అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నామని, తమ సమస్యకు పరిష్కారం చూపాలని కొరుతూ దరఖాస్తు చేసుకోగా పెద్దపల్లి ఆర్డీవోకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

విశ్వశాంతి హైస్కూల్లో పర్యావరణ దినోత్సవం

ప్రజాపక్షం/కోరుట్ల: జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని గడి బురుజు వద్ద గల విశ్వశాంతి హైస్కూల్లో పర్యావరణ దినత్సోవం సందర్భంగా పాఠశాల ఆవరణలో కరస్పాండెంట్ బ్రహ్మన్న, శంకర్ శర్మ మొక్కలు నాటారు. విద్యార్థులు ర్యాలీగా వెళ్లి పర్యావరణాన్ని కాపాడాలని నినదించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రకృతిని కాపాడితే అది మనల్ని కాపాడుతుందని ప్రకృతి సమతుల్యంగా ఉండి మంచి గాలి, నీరు అందాలంటే చెట్లను పెంచాలని సూచించారు. విద్యార్థులందరు వారి ఇండ్ల వద్ద మొక్కలు పెంచాలని మీ పొరుగు వారికి అవగాహన కల్పించి మొక్కలు పెంచేలా చూడాలని పచ్చని చెట్టు ప్రగతికి మెట్టని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు

మద్దుట్లలో పాలం బాట

ప్రజా పక్షం/మల్యాల : విద్యుత్ అధికారులు సోమవారం పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. మల్యాల మండలం మద్దుట్ల గ్రామంలో రామన్న పేట ఏ ఈ శ్రీనివాస్ తో పాటు విద్యుత్ సిబ్బంది పర్యటించారు. వ్యవసాయ బావుల మోటార్ల కు కెపాసిటర్ ల బిగించడం వల్ల కలిగే ఉపయోగాలతో పాటు,అనుమతి లేనిదే ట్రాన్స్ఫార్మర్లు ముట్టడం ఏబి స్విచ్చులు వెయ్యడం వంటివి చేయ వద్దని సిబ్బంది వచ్చే వరకు వేచి ఉండాలని ఆయన రైతులను కోరారు.ఈకార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

తేజస్ విద్యార్థికి జూడోలో గోల్డ్ మెడల్

ప్రజాపక్షం/కొత్తపల్లి: కరీంనగర్ ప్రాంతీయ క్రీడా పాఠశాలలో ఆదివారం జరిగిన జిల్లా స్థాయి జూడో పోటీలలో తేజస్ విద్యార్థి గోల్డ్ మెడల్ సాధించినట్లు చైర్మన్ సతీష్‌రావు తెలిపారు. తేజస్ జూనియర్ కళాశాల ప్రథమ సంవత్సరం చదువుతున్న అంరటి రాంతేజ గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్ర స్థాయి జూడో పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థికికళాశాలచైర్మన్ సతీష్‌రావు అభినందించారు.

కాకతీయ విద్యాలయంలో వన మహోత్సవ వేడుకలు

ప్రజాపక్షం / ఇబ్రహీంపట్నం : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని కాకతీయ విద్యాలయంలో సోమవారం పాఠశాల యాజమాన్యం వన మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థుల ఆకుపచ్చ వేషధారణతో పాఠశాల ఆవరణ గ్రీనరీ వాతావరణం సంతరించుకుంది. అనంతరం వన మహోత్సవ వేడుకలలో భాగంగా పాఠశాల ఆవరణలో చిన్నారులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కాకతీయ పాఠశాల కరస్పాండెంట్ రాపెల్లి సంజయ్ మాట్లాడుతూ మానవాళి మనుగడకు వృక్ష సంపద ఎంతో అవసరమని ప్రతి ఒక్కరు తమ ఇంటి ఆవరణలో ఒక మొక్కను నాటి వాటిని సంరక్షించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్డీఓ

ప్రజాపక్షం/ముత్తారం : మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సోమవారం మంథని ఆర్డీవో సురేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయు మాట్లాడుతూ భూ భారతీలో వచ్చిన ధరకాస్తులను వెనువెంటనే పరిష్కారం చేయాలని తెలిపారు. ఆగస్టు 15 లోపు వచ్చిన ధరకాస్తూల పెండింగ్ పనులను పూర్తి చేయా తెలిపారు. అనంతరం సిబ్బందితో మాట్లాడి తగిన సలహాలు, సూచనలు తెలిపారు. ఇక్కడ తహశీల్దార్ మధుసూధన్ రెడ్డి,నాయబ్ తహశీల్దార్ షఫీ, ఆర్ఏ లు రాజబాబు,సరీన్ సాయి రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.

పరిశుభ్రతే హెపటైటిస్‌కు పరిష్కారం

ప్రజాపక్షం/జన్నారం: ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం సందర్భంగా తపాలపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ అసిస్టెంట్ కొల్లూరు కమలాకర్ మాట్లాడుతూ హెపటైటిస్ వ్యాధి అపరిశుభ్రమైన ఆహారం, కలుషితమైన నీరు, రక్త మార్పిడి, అపరిశుభ్ర సిరంజీలు, పచ్చబొట్లు వంటి వి కారణంగా వ్యాపిస్తుందంటూ, పరిశుభ్రమైన ఆహారం తీసుకోవడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా ఈ వ్యాధిని నివారించవచ్చని సూచించారు. ఈ సందర్భంగా ఆయా రకాల హెపటైటిస్ లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యాధి నిరోధక టీకాలపై విద్యార్థులకు స్పష్టమైన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీధర్, ఉపాధ్యాయులు ,విద్యార్థులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

దాడి కేసులో ఇద్దరిపై కేసు నమోదు:ఎస్ఐ

ప్రజాపక్షం/కాసిపేట:ముత్యంపల్లి గ్రామంలో ఇద్దరు యువకులు కలిసి ఓ వ్యక్తి పై దాడి చేసిన సంఘటన శనివారం రాత్రి చోటు చేసుకుంది. కాసిపేట ఎస్ఐ ఆంజనేయులు కథనం ప్రకారం... కాసిపేట మండలానికి చెందిన గిన్నె సతీష్ శనివారం రాత్రి 8.30 గంటల సమయంలో ముత్యంపల్లి గ్రామంలోని పెద్దమ్మ గుడి సమీపంలోని రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా ఎదురుగా బైకుపై వేగంగా వస్తున్న ముదురకోల రాజు, ఆవుల రాజేందర్ అనే యువకులకు నెమ్మదిగా వెళ్ళమని సూచించాడని తెలిపారు. దీంతో కోపానికి వచ్చిన వారు సతీష్‌ను తిట్టి, ముఖంపై కొట్టి నెట్టివేయడంతో రోడ్డు పక్కన ఉన్న బండమీద పడిపోయిన సతీష్ తలకు, ముఖానికి గాయాలయ్యాయని వివరించారు. స్థానికులు గమనించి వెంటనే బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని పేర్కొన్నారు. బాధితుడి చెల్లె ముత్యాల లత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

అర్హతలేని ఏజెన్సీలకు టెండర్లు

కలెక్టర్‌కు ఐఎఫ్‌టియు వినతిపత్రం

ప్రజాపక్షం/శ్రీరాంపూర్:పోస్ట్ మెట్రిక్ హాస్టళ్ల నిర్వహణకు అర్హతలేని ఏజెన్సీలకు టెండర్లు కేటాయించడాన్ని నిరసిస్తూ కలెక్టర్‌కు ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి డి. బ్రహ్మానందం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒసిఎస్ టెండర్ నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్, పాన్, అనుభవం, డిక్లరేషన్, అగ్రిమెంట్ అవసరం. కానీ కొన్ని ఏజెన్సీలకు ఇవి లేకున్నా టెండర్లు ఇచ్చారు. ఇది రెడ్ స్టార్ మ్యాన్ పవర్ ఏజెన్సీకి అన్యాయం. మునుపటి ఏజెన్సీల వల్ల వర్కర్స్ వేతనాల విషయంలో, మహిళలతో దుర్వినియోగం జరిగింది. ఇప్పుడు వర్కర్లు కలసి ఏజెన్సీ రిజిస్టర్ చేసుకున్నారు. అర్హతలన్నీ ఉన్న రెడ్ స్టార్‌కి టెండర్లు ఇవ్వాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు సభ్యులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలి

అధికారులు సమన్వయంతో పని చేయాలి: అదనపు కలెక్టర్ డేవిడ్

ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :ప్రజావాణిలో వచ్చిన ప్రతి ఒక్క దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవనంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆసిఫాబాద్ తహసీల్దార్ లోకేశ్వర్ రావుతో కలిసి దరఖాస్తుదారుల నుండి వినతిపత్రాలను స్వీకరించారు. వృద్ధాప్య పింఛన్, వితంతు పింఛన్ మంజూరు చేయాలని, ఎస్‌డిఎఫ్ నిధుల ద్వారా నిర్మించిన సిసి రహదారులకు సంబంధించిన బిల్లులు విడుదల చేయాలని, ఇందిరమ్మ హౌసింగ్ పథకం వర్తింప చేయాలని, భూములకు నష్టపరిహారం అందించాలని పలువురు సమస్యలు వినిపించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు ఆశతో వినతులు ఇస్తున్నారు. వాటిని అలసత్వం లేకుండా, సమయానికి పరిష్కరించేలా అధికారులు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

అభివృద్ధిని ఓర్వలేక తప్పుడు ప్రచారం

ప్రజాపక్షం /మంచిర్యాల టౌన్:మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అసత్యమని, అభివృద్ధిని ఓర్చలేక తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంచిర్యాల కాంగ్రెస్ నేతలు తీవ్రంగా విమర్శించారు. సోమవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో టిపిసిసి ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి తిరుపతి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు మీడియాలో కనిపించాలనే ఆత్రతతో అసత్య ఆరోపణలు చేస్తున్నారు. ఆయన 20 ఏళ్ల పాలనలో మంచిర్యాల 50 ఏళ్ల వెనుకబాటులో పడింది. కాంగ్రెస్ ఎమ్మెల్యేప్రేమ్ సాగర్ రావు ఏడాదిలోనే మున్సిపాలిటీలో ఎన్నడూ చూడని అభివృద్ధి చేసి చూపించారు. దీనిని ఓర్వలేని దివాకర్ రావు అధికారులను బెదిరిస్తూ అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్నారు అని విమర్శించారు. ఇప్పటికే మంచిర్యాలలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, ఇండస్ట్రియల్ పార్క్, రాళ్ల వాగు కరకట్ట, మహిళా శక్తి భవన్, ఐటిఐ స్కిల్ కళాశాల, నర్సింగ్ కళాశాల, దండేపల్లి రెసిడెన్షియల్ స్కూల్, లక్షెట్‌పేట ప్రభుత్వ పాఠశాల, ప్రభుత్వ ఆసుపత్రి వంటి అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఈ సమావేశంలో మాజీ వైస్ చైర్మన్ నల్ల మహేష్, మాజీ చైర్‌పర్సన్ వసుంధర, కౌన్సిలర్లు ప్రభాకర్, మజీద్, సదానందం, నగేష్, సత్తమ్మ, మహిళా నాయకులు పెంట రజిత, గజ్జల హేమలత, ఆర్కల హేమలత, ఇతర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

గుంతల రహదారి బాగుచేయండి సార్లూ...

తుడుం దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి భగవంత్ రావు

ప్రజాపక్షం /తిర్యాణి :తిర్యాణీ మండల కేంద్రానికి వచ్చే ప్రధాన రహదారి గుంతల మయమై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొంటూ ఇకనైనా రోడ్లను బాగు చేయండి సార్లు అంటూ తుడుం దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి భగవంత్ రావు సోమవారం రోజున కొమరం భీమ్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకులు మారినా, ప్రభుత్వాలు మారినా తిర్యాణీ మండల పరిస్థితి మాత్రం మార్చలేక పోతున్నాయన్నారు. త్రీ క్లైన్ నుండి తిర్యాణీ వరకు ఉన్న ప్రధాన రహదారి పూర్తిగా గుంతలతో నిండిపోవడంతో వర్షాకాలంలో ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని, ప్రమాదాలు జరిగి అనేకమంది గాయాల పాలవుతున్నారని వాపోయారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి రహదారి మరమ్మత్తులకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్‌ను డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తుడుం దెబ్బతో పాటు మండలంలోని అన్ని సంఘాలను కలుపుకొని రోడ్డుపై వంటావార్పు వంటి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో తుడుం దెబ్బ నాయకులు పెందోర్ ధర్ము, కోట్నక గణపతి, మండల ప్రచార కార్యదర్శి జైనేని చంద్ర శేఖర్ (చిట్టి), గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అక్రమ రవాణాపై ప్రజలకు అవగాహన

ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :మానవ అక్రమ రవాణాపై ప్రజలందరికీ అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని డిసిపిఒ బుర్ల మహేష్ అన్నారు. సోమవారం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని బాల రక్ష భవన్‌లో మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై 30న ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినంగా నిర్వహిస్తున్నాం. వెనుకబడిన కొమురం భీమ్ జిల్లాలో ఈ సమస్యను నిరోధించేందుకు ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు, బాల రక్ష భవన్ సిబ్బంది సహకారంతో గ్రామాలు, గిరిజన తండాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి అన్నారు. అనుమానాస్పదంగా కనిపించే వ్యక్తులకు సంబంధించి వెంటనే 1098, 181, 100, 112 నంబర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాల రక్ష భవన్ సిబ్బంది శ్రావణ్ కుమార్, బాల ప్రవీణ్ కుమార్, నాసిర్ ఉస్మాన్, షూర్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు జిల్లా సమన్వయకర్త సంతోష్ కుమార్, ప్రభు దేవాజి, సంతోష్ పాల్గొన్నారు.

టైగర్ జోన్ ఆంక్షలు ఎత్తివేయాలి: బిజెపి నేత ఎర్రబెల్లి

ప్రజాపక్షం/జన్నారం :కవ్వాల్ టైగర్ జోన్‌లో విధించిన ఆంక్షలను సడలించాలన్న డిమాండ్‌తో జన్నారంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్ష సోమవారంతో 13వ రోజుకు చేరింది. మండల సామాజిక కార్యకర్తలు శ్రీరాముల భూమాచారి, బద్రినాయక్ చేపట్టిన దీక్షకు బిజెపి రాష్ట్ర నాయకుడు ఎర్రబెల్లి రఘునాథరావు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టైగర్ జోన్ పేరుతో ప్రజలపై ఆంక్షలు మోపడం సమంజసం కాదన్నారు. మండలంలో భారీ వాహనాల రాకపోకలపై ఉన్న నిషేధాన్ని వెంటనే ఎత్తివేయాలని, దీనివల్ల ప్రాంత ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటోందని చెప్పారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పవన్, రమేష్ గాడ్, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దపులి బాధితుడికి పరిహారం

బెల్లంపల్లి అటవీక్షేత్రాధికారి పూర్ణచందర్

ప్రజాపక్షం/కాసిపేట:కాసిపేట మండలంలోని రొట్టెపల్లి అటవీ శివారులో ఆదివారం పెద్దపులి దాడిలో హతమైన దూడ యజమానికి సోమవారం నష్టపరిహారం అందజేశారు. బెల్లంపల్లి అటవీక్షేత్రాధికారి పూర్ణచందర్ బాధితుడికి రూ.8 వేల చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన్యప్రాణుల దాడిలో హతమైన పశువులకు అటవీ శాఖ వెంటనే స్పందించి 24 గంటల్లో పరిహారం అందిస్తున్నదన్నారు. వన్యప్రాణులను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు. తిరుమలపూర్, రొట్టెపల్లి, వెంకటాపూర్ పరిసర అటవీ ప్రాంతాల్లో పెద్దపులి సంచరిస్తోందని, పంట పొలాల్లో పనిచేసే రైతులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. పశువుల కాపర్లు అడవిలోకి లోపలికి వెళ్లవద్దని, పెద్దపులికి సంబంధించిన ఆనవాళ్లు కనిపించిన వెంటనే అటవీ సిబ్బందికి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముత్యం పల్లి డివ్యూటీ రేంజ్ ఆఫీసర్ ప్రవీణ్ నాయక్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సత్యనారాయణ, ఎఫ్‌బిఒలు యుగంధర్, కుమారస్వామి పాల్గొన్నారు.

ఎస్ఐ ఆంజనేయులును సత్కరించిన సిపిఐ, ఎఐటియుసి నాయకులు

ప్రజాపక్షం/కాసిపేట:కాసిపేట పోలీస్ స్టేషన్‌లో ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ ఆలుగుజ్జుల ఆంజనేయులును సిపిఐ, ఎఐటియుసి నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా సత్కరించారు. పోలీస్ స్టేషన్‌లో జరిగిన కార్యక్రమంలో శాలువాతో కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దాగం మల్లేష్, తాపీ సంఘం జిల్లా కార్యదర్శి జాడిపోషం,తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి..

బస్సు-బైక్ ఢీ కొట్టుకోవడంతో ప్రమాదం

ప్రజాపక్షం/బైంసా :బైంసా పట్టణ సరిహద్దు ప్రాంతంలో గల సేవాలాల్ చౌక్ సమీపంలో సోమవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదం జరిగింది.ఈ ఘటనలో కుభీర్ మండలం సిర్పెల్లి తాండకు చెందిన ఆడే నరేష్(45) మృతి చెందాడు.ఆడే ముధోల్ నియోజకవర్గ కేంద్రంలో ఆశ్రమ పాఠశాలలో వ్యాయమ ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్నాడు.బైంసా లోని ఖాన్ ఆటో నగర్ వైపు నుంచి ముధోల్ ఆశ్రమ పాఠశాలకు ద్విచక్రవాహనంపై వెళ్తున్న ఆడే నరేష్,నిజామాబాద్ వైపు నుంచి బైంసా కు వస్తున్న బస్సు సేవాలాల్ చౌక్ సమీపంలో ఢీ కొట్టకోవడంతో ఘటన చోటు చేసుకుంది.ప్రమాదంలో అపస్మారక స్థితికి చేరుకున్న వ్యాయమ ఉపాధ్యాయుడు ఆడే నరేష్ ను 108 అంబులెన్స్ లో బైంసా ఏరియా ఆసుపత్రికి తరలించారు.అప్పటికే ఆయన మృతి చెందినట్లుగా తెలిసింది.సమాచారం తెలుసుకున్న పట్టణ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.

ఇద్దరికి జైలు శిక్ష విధించిన మెజిస్ట్రేట్

ప్రజాపక్షం/మోర్తాడ్:నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని మోర్తాడ్, తిమ్మాపూర్ గ్రామాలకు చెందిన మద్యం తాగి వాహనాలు నడిపిన ఇద్దరు నింధితులకు జైలు శిక్ష విధించడం జరిగిందని మోర్తాడ్ ఎస్ఐ బి.రాము సోమవారం తెలిపారు. ఆదివారం రోజు రాత్రి సమయంలో మద్యం తాగి న్యూసెన్స్ చేసిన మోర్తాడ్ గ్రామానికి చెందిన జగన్నాథం సాయిబాబాకు ఏడు రోజులు, మద్యం తాగి బైక్ నడిపించిన తిమ్మాపూర్ గ్రామానికి చెందిన గోపిడి మురళికి 4 రోజులు స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఆర్మూర్ గట్టు గంగాధర్ జైలు శిక్షను విధించారనిఎస్ఐతెలిపారు.మద్యంతాగిఎవ్వరూ వాహనాలు నడపరాదని ఎస్ఐసూ చించారు.

ప్రమాద బాధితుని మాజీ ఎమ్మెల్యే పరామర్శ

ప్రజాపక్షం/నందిపేట్:నందిపేట్ మండలంలోని అయిలాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎర్రటి మోహన్ కుటుంబ సభ్యులను సోమవారం జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, ఆర్మూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట రాజేశ్వర్ రెడ్డి, రాజుగౌడ్, రమణ గౌడ్, రుమ్మ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. అక్కడినుండి మేకల సంజీవ్ కుటుంబాన్ని పరామర్శించారు.

నందిపేట్ సంతలో సమస్యల తిష్ట

ప్రజాపక్షం/నందిపేట్:నందిపేట్ మండల కేంద్రంలో ఎన్నో సంవత్సరాల క్రితం నుంచి కొనసాగుతున్న సంత ఇప్పటికి సమస్యలతో కొట్టుమిట్టాడుతుంది. ప్రతి సంవత్సరం లక్షలాది రూపాయలు తైబజార్ రూపంలో వస్తున్న ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలేదు. సంతలో రేకుల షెడ్డు నిర్మాణం ఇంత వరకు జరగలేదు. ఎండాకాలం ఎండలో వర్షాకాలం వర్షంలో కూరగాయలు అమ్ముకోవాలి. వారు ప్రతి వారం డబ్బులు కట్టవలసిందే. తాగునీటి వసతి లేదు. నీళ్ల కోసం ప్లాస్టిక్ బాటిల్ నింపుకొని తెచ్చుకోవలసిందే. కొద్దిగా ఆలస్యం అయినా ఆటోలు ఉండవు. రవాణా సౌకర్యం లేదు. ఎన్ని అసౌకర్యాలున్నా పట్టించుకొనేవారు లేరు. కనీసం ప్రజాప్రతినిదులు చూసి చూడనట్టు ఉంటారు. అందుకే సంత కోసం ప్రత్యేకంగా రైతు బజార్ ఏర్పాటు చేసి రైతులకు మేలు చేకూర్చాలని పలువురు కోరుతున్నారు. దీనివల్ల వచ్చే ఆదాయం మార్కెట్ కమిటి ఏర్పాటు చేసి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. గ్రామ పంచాయతీకి ప్రతి సంవత్సరం తైబజార్ వేలం వేస్తే సుమారు పది లక్షల రూపాయలు వస్తాయి. ఈ డబ్బులు కనీస సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారు. ఇకనైనా ప్రభుత్వం శాశ్వత ప్రాతిపదికన స్తలం కేటాయించి రైతు బజార్‌ల నిర్మాణం చేయాలని మండల రైతులు కోరుతున్నారు.

విద్యార్థులకు అండగా నిలిచిన మస్కాపూర్ అంజయ్య

ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్:ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ ఉన్నత పాఠశాలలో తెలుగు స్కూల్ అసిస్టెంట్ వెన్నం అంజయ్య తన ఉదారతను చాటుకున్నారు.సోమవారం ఆయన తన స్వంత ఖర్చుతో 6వ తరగతి చదువుతున్న 140 మంది విద్యార్థులకు తెలుగు చూచిచ్రాత నోట్ బుక్స్,పెన్సిల్స్,ఎరేజర్లు,షార్పనర్‌లను అందించారు.ఇది విద్యార్థులలో చేతిరాతను ప్రోత్సహించడంతో పాటు,వారికి అవసరమైన సామగ్రిని సమకూర్చింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు విద్యార్థులకు ఈ సామగ్రిని పంపిణీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ,చేతిరాత బాగుంటేనే భవిష్యత్తు బాగుంటుంది అని అన్నారు. ప్రతి విద్యార్థి రోజుకు కనీసం ఒక పేజీ వ్రాసి,తమ రాసే విధానాన్ని పెంపొందించుకోవాలని ఆయన సూచించారు.చేతిరాత కేవలం అక్షరాలను అందంగా రాయడమే కాకుండా,వ్యక్తిత్వాన్ని మెరుగుపరిచి,ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని నరేందర్ రావు నొక్కి చెప్పారు.విద్యార్థులు తమ అక్షరాలను మెరుగుపరచుకోవడానికి ఈ నోట్ బుక్స్ ఇతర సామగ్రి ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుడి కృషికి ప్రశంసలు వెన్నం అంజయ్య చూపిన ఈ ఉదారతను పాఠశాల యాజమాన్యం,విద్యార్థులు,వారి తల్లిదండ్రులు ప్రశంసించారు.ఉపాధ్యాయులు కేవలం పాఠాలు చెప్పడమే కాకుండా,విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని అంజయ్య నిరూపించారని పలువురు కొనియాడారు. కుర్ర శేఖర్,షేక్ ఇమ్రాన్ తదితర ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.

కమల్ కోట్‌లో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

నేర నివారణకు సామాజిక భాగస్వామ్యం..

ప్రజాపక్షం/మామడ :మామడ మండలంలోని కమల్ కోట్ గ్రామంలో నేర నివారణ సామాజిక అవగాహన లక్ష్యంగా కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.ప్రతి గ్రామంప్రతి పౌరుడు ..నేర నివారణలో భాగస్వామి కావాలి అనే నినాదంతో పోలీసులు పజల్లోకి వెళ్లారు.అనంతరం అనుమతులు లేకుండా నడుపుతున్న 70 ద్విచక్రవాహనాలను,1ఆటో మొబైల్ వాహనాన్ని స్వాదీనం చసుకుని,సంబంధిత నిబంధనల ప్రకారం జరిమానాలను విధించారు.ఇది ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై కఠిన చర్యలకు నిదర్శనం.ఈ సందర్భంగా నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీనా మాట్లాడుతూ సైబర్ నేరాలు,ట్రాఫిక్ సమస్యలు,నిషేధిత మత్తు పదార్థాల వినియోగం,సీసీటీవీ కెమెరాల ప్రాముఖ్యత,మద్యం సేవనం,మైనర్ల చేత వాహనాలు నడుపడం వంటి సామాజిక సమస్యలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించారు.అంతేకాకుండా,ఆస్తి సంబంధ నేరాల నివారణలో ప్రజల భాగస్వామ్యం ఎంత కీలకమో స్పష్టంగా తెలియజేశారు.నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీనా తో పాటు,సోన్ ఇన్స్పెక్టర్ గోవర్ధన్ రెడ్డి,మామడ ఎస్ఐ అశోక్,లక్ష్మణాచందా ఎస్ఐ శ్రీనివాస్,ఇతర పోలీస్ స్టేషన్ సిబ్బంది.గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జుమ్మెరాత్ పేట్ హైస్కూల్ ఆకస్మిక తనిఖీ

ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :నిర్మల్ జిల్లా కేంద్రంలోని జుమేరాత్ పేట్ గవర్నమెంట్ హై స్కూల్ ను సోమవారం రోజు జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు ఆకస్మికంగా తనిఖీ చేశారు.అనంతరం టీచర్ల హాజరు రిజిస్టర్ ను క్షుణ్ణంగా పరిశీలించి క్యాజువల్ లీవ్ తీసుకున్న వారి వివరాల పై ఆరా తీశారు.ఉపాధ్యాయులు క్యాజువల్ లీవ్ తీసుకునేందుకు అవసరమైన కారణాలను అడిగి తెలుసుకున్నారు.అత్యవసరమమైతే తప్ప క్యాజువల్ లీవ్ తీసుకోవద్దని ఆదేశించారు.తరగతి గదులు,పాఠశాల ఆవరణలో పరిశుభ్రతను పరిశీలించారు.తరగతి గదులలో ఉపాధ్యాయుల బోధన తీరును గమనించి పలు అంశాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా డిఈఓ రామారావు ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఉపాధ్యాయులంతా ప్రార్థన సమయానికన్న ముందుగానే పాఠశాలకు హాజరుకావాలని సూచించారు.సమయపాలన తప్పనిసరిగా పాటించాలన్నారు .అలాగే సిలబస్ కనుగుణంగా పాఠాలను పూర్తి చేయాలన్నారు. ఉపాధ్యాయులు ఎఫ్ఎల్ఎన్/ఎల్ఐపి కార్యక్రమాలను చక్కగా నిర్వహించాలని,విద్యార్థుల సామర్థ్యాల మెరుగుదలకు కృషి చేయాలనీ సూచించారు.యూనిఫామ్,పాఠ్య పుస్తకాల పంపిణీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అన్నీ వివరాలను ఆన్లైన్ లో ఆప్లోడ్ చేయాలన్నారు.అనంతరం పాఠశాలలోని రికార్డులను పరిశీలించారు.అలాగే మధ్యాహ్న భోజనం వంటగదిని కూడా డిఈఓ తనిఖీ చేశారు.పాఠశాల ప్రాధానోపాధ్యాయులురవిబాబు,ఉపాధ్యాయులు,విద్యార్థులుపాల్గొన్నారు.

ఎంఆర్ఐ,న్యూరో డాక్టర్ నియామకంపై ఆమ్‌ఆద్మీ పార్టీ విజ్ఞప్తి

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :నిర్మల్ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో తక్షణమే యం.ఆర్.ఐ స్కానింగ్ సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని,అలాగే ఒక న్యూరో డాక్టర్‌ను నియమించాలని ఆమ్ ఆద్మీ పార్టీ(ఆఆప్) నిర్మల్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ హదన్ కలెక్టర్‌ను కోరారు.నిర్మల్ లోని 200 పడకల ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌కు ప్రతి రోజు వందలాది మంది పేద ప్రజలు వైద్య సేవలు పొందడానికి వస్తున్నారని,అయితే ప్రస్తుతం అక్కడ యంఆర్ఐ స్కానింగ్ సౌకర్యం,న్యూరో డాక్టర్ అందుబాటులో లేక పోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు.అత్యవసర పరిస్థితుల్లో,ప్రత్యేక వైద్య సేవలు అవసరమైనప్పుడు రోగులు దూర ప్రాంతాలకు వెళ్లవలసి వస్తోందని,ఇది వారికి ఆర్థికంగా,శారీరకంగా భారంగా మారుతోందని వివరించారు.ప్రజల ఆరోగ్య సంరక్షణ దృష్ట్యా,ఈ సౌకర్యాలను తక్షణమే ఏర్పాటు చేయాలని,తద్వారా నిర్మల్ జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ హైదర్, సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షుడు సీ.హెచ్.వినోద్,వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ సాధిక్, జాతీయ మానవ హక్కుల సహాయ సంఘం జిల్లా చైర్మన్ బి.శ్రీనివాస్,సభ్యులు రావుఫ్, తదితరులు పాల్గొన్నారు.

ఉర్దూ పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుల నియామకం

ప్రజాపక్షం/సిర్పూర్ టి :ఉర్దూ మీడియం పాఠశాలలో తెలుగు భాష బోధన లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తల్లిదండ్రులు జిల్లా కలెక్టర్ వెంకటేష్ దొత్రేకు సోమవారం వినతిపత్రం సమర్పించారు. తెలుగు ఉపాధ్యాయుల నియామకానికి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ సందర్భంగా మాజీ వార్డు సభ్యులు ఇష్ఫాత్ హుసేన్ సమస్యను వివరించారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం.

ప్రజావాణిలో జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం..

ప్రజాపక్షం/తానూర్ :ప్రజావాణిలో జాయింట్ కలెక్టర్ ఫైజాన్ హైమద్ కు సోమవారం ఝరి(బి) ఝరి తాండ,గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు.తమ గ్రామానికి చిన్న వంతెన ఉండడం ద్వారా కొద్దిపాటి వర్షాలకు,రాకపోకలకు ఇబ్బంది అవుతుందని,తొందరలోనే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని,గ్రామస్తులు కోరారు.అయన సానుకూలంగా స్పందించి తొందర్లోనే ఎస్టిమేట్ వేసి ప్రభుత్వానికి నివేదికను అందిస్తామని తెలిపారు.వినతి పత్రం అందించిన వారిలో.మాజీ ఎంపిటిసి జల్లేవార్ శివదాస్,ఆసంమాధవ్,బోడ్డోళ్ల యోగేశ్వర్,తదితరులు పాల్గొన్నారు.

అంధుల ఆశ్రమంలో జన్మదిన వేడుక

ప్రజాపక్షం/శ్రీరాంపూర్ :శ్రీరాంపూర్ లోని సాయి వృద్ధాశ్రమం, దృష్టి అంధుల పాఠశాలలో అద్విక జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. స్థానిక దంపతులు స్రవంతి, రాజేష్ తమ కుమార్తె అద్విక పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమంలో ఫలాల పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టి ఆశ్రమవాసులతో కలిసి ఆనందం పంచుకున్నారు. పాప పుట్టినరోజు వేడుకను ఆశ్రమంలో జరపడం, అక్కడి వృద్ధుల ఆశీస్సులు దక్కడం ఎంతో ఆనందంగా ఉందని తల్లిదండ్రులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జంపాల విజయలక్ష్మి , చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

రామేశ్వరాలయానికి పోటెత్తిన భక్తులు

ప్రజాపక్షం/పిట్లం:శ్రావణ మాసం మొదటి సోమవారంను పురస్కరించుకుని భక్తులు పిట్లం మండలకేంద్రంలోని చెరువుకట్ట వద్ద గల రామేశ్వరాలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయ అర్చకులు గంగాధర్ జోషి పంతులు ఆధ్వర్యంలో భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పరమేశ్వరునికి అన్నపూజ, ఆకుల పూజ నిర్వహించి అభిషేకాలు చేశారు. పిట్లం మండలకేంద్రానికి చెందిన వడ్ల కళావతి అంజయ్య దంపతులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీ సభ్యులు సౌకర్యాలు కల్పించారు.

ఉచితంగా ఆవుపాల పంపిణీ

గత 15 సం,రాల నుండి పంపిణీ చేస్తున్న భూమయ్య

ప్రజాపక్షం/భీమ్‌గల్: పట్టణానికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త జవ్వాజి భూమయ్య గత 15జం,రాల నుండి నాగుల పంచమిని పురస్కరించుకోని ఆవుపాలను పంపిణీ చేస్తు అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారు.ఈ సందర్భంగా జవ్వాజి భూమయ్య మాట్లాడుతు చాలా మంది నాగుల పంచమిని పండుగ రోజున ఆవుపాలను పుట్టలో పోయడానికి పాలు దొరకకా చాలా ఇబ్బందులు పడటాన్ని చూసానని,ఆ రోజునుండి నేను ప్రతి సంవత్సరం ఆవు పంపిణీ చేయాలని నిశ్చయించుకున్నట్లు జవ్వాజి భూమయ్య తెలిపారు.

నందీశ్వరునికి జలాభిషేకం

ప్రజాపక్షం/భీమ్‌గల్:వర్షాలు సంవృద్ధిగా కురవాలని కోరుతు భీమ్‌గల్ సర్వసమాజ్ కమిటి అధ్వర్యంలో సోమవారం నాడు నదీ జలాలతో జలాభిషేకం నిర్వహించారు.ఉ మయం పట్టణానికి చెందిన రైతులు గోదా వరి నదీ జలాలతో ఉరేగింపుగా వచ్చి నందీ శ్వర ఆలయంలో పురోహితులు రాజ్‌కుమా ర్ అధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.అనంతరం జలాలతో నందీశ్వరునికి అభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్వసమాజ్ కమిటి అధ్యక్షుడు నీలం రవి మాట్లాడుతు ప్రతి సంవత్సరం వర్షాకాలం లో వర్షాలు సంవృద్ధిగా కురిసి పంటలు బా గా పండాలని కోరుతు పురాతన నందీశ్వర ఆలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తా మని తెలిపారు.అనంతరం తీర్థప్రసాదాలను అందజేశారు.కమిటి సభ్యులు మోహన్, హ రీష్,నురేంధర్,అశోక్, బాలయ్యరైతులు తది తరలు పెద్ద ఎత్తున పాల్గోన్నారు.

బోనాలు ఎత్తిన మహిళలు

ప్రజాపక్షం/మోర్తాడ్:నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో సోమవారం ఉ దయం గ్రామంలోని అతి పురాతన శ్రీ రాజ రాజేశ్వర స్వామి మందిరం నుంచి గ్రామం లోని మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలు ఎత్తు కొని మందిరం నుంచి గోదావరి నీటిని ఉరే గింపుగా గ్రామంలోని గోవింద రెడ్డి కాలనీ లో గల నాగమ్మ గుడి వద్దకు గోదావరి నీటి ని డప్పు వాయిద్యాలతో ఉరేగింపుగా నాగ మ్మ గుడికి తీసుకవచ్చారు. అనంతరం పూ జారి గీతము నాగమ్మ గుడిలో ప్రత్యేక పూజ లు నిర్వహించారు. మహిళలు గ్రామంలో ఈ సంవత్సరం పుష్కలంగా వర్షాలు కురిసి రైతన్నలు వేసిన అన్ని రకాల పంటలు పుష్క లంగా పండి, రైతులకు లాభాలు వచ్చేలా చే స్తూ గ్రామంలోని ప్రజలందరినీ చల్లగా చూ డాలని పూజలు చేశారు. అనంతరం అన్న దానకార్యక్రమంనిర్వహించారు.కార్యక్రమ ంలోగ్రామంలోని అనేకమంది పాల్గొన్నా రు.

భీమ్‌గల్ మండలంలో డెంగీ కేసుల నమోదు

ప్రజాపక్షం/భీమ్‌గల్: డెంగ్యూలు కేసులు నమోదు కావడం పట్ల మండలంలో ప్రజలు భయాందోళనలకు లోనవుతున్నారు.భీమ్ గల్ మండలంలోని బాబానగర్ కాలనీ,భీమ్ గల్ పట్టణంలో ఇద్దరికి డెంగ్యూ రావడంతో ఎంపిడివో సంతోష కుమార్,ప్రభుత్వ ఆసు పత్రి వైద్యుడు డాక్టర్ అజయ్,మున్సిపల కమిషనర గోపు గంగాధర్‌లు తమ సిబ్బం దితో కలిసి సోమవారం నాడు డాఎగ్యూ వచ్చిన వారి ఇంటి పరిసరాలను తనిఖీ చేసి పైరాథన్ స్ప్రే చేయించారు.ఇంటి పరిస రాలు పరిశుభరగా ఉంచుకోవాలని వారికి సూచించారు.వర్షాకాలంనేపథ్య ంలో తమ ఇండ్ల వద్ద నీరు నిలువకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వారికి సూచించారు.ఈ కా ర్యక్రమంలో ఆరోగ్య,మున్సిపల్,ఆశా కార ్యకర్తలు పాల్గోన్నారు.

కమిటీ సభ్యులు ఆలయ అభివృద్ధికి కృషి చేయాలి

ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్

ప్రజాపక్షం/నిజామాబాద్:ఆలయ కమిటీ సభ్యులు నిజా యితీగా పని చేసి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని ప్ర భుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అన్నారు. సోమవారం జెండా బాలాజీ ఆలయ కమిటీ శంభుని గుడి ఆలయ కమిటీ, శ్రీ సంతోషిమాత సాయిబాబా ఆలయ కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవంలో ముఖ్యఅతిథులుగా, ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ పాల్గొన్నారు. పట్టణ కేంద్రంలోని పలు దేవాలయ కమిటీ నూతన చైర్మన్ లవంగ ప్రమోద్‌కుమార్, డైరెక్టర్లుగా పాలకొండ నర్సింగ రావు,సిరిపురం కిరణ్‌కుమార్, వేముల దేవిదాస్, మంత లక్ష్మ ణ్, పవర్ విజయ, కొర్వ రాజ్‌కుమార్, శంభుని గుడి ఆలయ కమిటీ చైర్మన్ బింగి మధు, డైరెక్టర్లుగా గాజుల కిషోర్, గాండ్ల సంతోష్‌కుమార్, కమల్ కిషోర్, శేఖర్, రమేష్, రేఖ, శ్రీ సంతోషిమాత సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్‌గా గంగాకిషన్, డైరెక్టర్లుగా రాంరమేష ప్రవీన్‌కు మార్, శివలింగం, శాంతబాయి ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ జెండా బాలాజీ, శంభుని గుడి, శ్రీ సంతోషిమాత సాయిబాబా ఆలయాలు చాలా పురాతనమై నవి. ఎంతో మహిమలు గలవన్నారు. నాకు ఆలయాల అభి వృద్ధికి సహకారమందించే అవకాశం రావటం సంతో షంగా ఉందన్నారు. కార్యక్రమంలో తాహెర్‌బిన్ హందాన్, మానాల మోహన్‌రెడ్డి, రాజిరెడ్డి, వేణు, పాల్గొన్నారు.

గుంజీళ్ల మాస్టర్‌కు'ఆయూష్ ఉదయ్ సమ్మాన్' అవార్డు

ప్రజాపక్షం/నిజామాబాద్ :గుంజీళ్ల మాస్టర్ అందె జీవన్ రావుకు 'ఆయూష్ ఉదయ్ సమ్మాన్ అవార్డు వరించింది. దక్షిణ గోవాలోని ఐటిసి ఫార్చూన్ రిసార్ట్‌లో నిర్వహించబ డిన 'ఇంటర్నేషనల్ ఆయూష్ కాంక్లేవ్' సదస్సులో గుంజీళ్ల మాస్టర్ అందె జీవన్‌రావుకు 'ఆయూష్ ఉదయ్ సమ్మాన్' అవార్డును ప్రదానం చేసినట్లు తెలిపారు. ఈ అవార్డును గోవా కార్టోరిమ్ నియోజకవర్గ శాసననసభ్యులు గోవా పరి శ్రమల అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ అలెక్సో రిజినాల్డో లారెంకో చేతుల మీదుగా అందె జీవన్‌రావు అందుకున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో అందె జీవన్‌రావు 'సూపర్ బ్రెయిన్ యోగ ఎన్ అప్రొప్రియేట్ యోగిక్ ఎక్సర్ సైజ్ ఫర్ సుపీరియర్ ఇంటెలెక్ట్ అండ్ వెల బీయింగ్ అనే అంశంపై తన పరిశోధనా పత్రాన్ని సమర్పించి మాట్లాడారు. సూపర్ బ్రెయిన్ యోగాతో మెదడు ఉత్తేజం చెంది జ్ఞాపకశక్తి మెరు గుపడుతుందని పలు పరిశోధనలో తేలిందని ఆ పరిశోధ నలో కుండలిని యోగ చేయటంతో కలిగే ప్రయోజనాలు సూపర్ బ్రెయిన్ యోగాతో కలుగుతాయని ప్రాణాయామ శక్తి మూలాధారం నుండి సహస్రారం వరకు ప్రవాహం రెండింటిలో జరుగుతుందని తెలిపారు. కృత్రిమ మేధతో సూపర్ బ్రెయిన్ యోగ అనుసంధానం చేయటంతో మెరు గైన ఫలితాలను పొందవచ్చునని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

ప్రజాపక్షం/భీమ్‌గల్ :రేవంత్ రెడ్డి చెపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చెరికలు జరుగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ బాల్కోండ నియోజకవర్గ ఇంచార్జీ ముత్యాల సునీల్ రెడ్డి అన్నారు.సోమవారం నాడు హైదరబాద్‌లో భీమ్‌గల్ మండలం సికింద్రాపూర్‌కు చెందిన బిఆర్ఎస్‌పార్టీ తాజా మాజీ సర్పంచ ఇంగ్లీష్ గంగాధర్‌తోపాటు సుమారు యాభై మంద్రి కార్యకర్తలు ముత్యాల సునీల అధ్వర్యంలో కాంగ్రెస పార్టీలో చెరారు.చెరిన వారిని కాంగ్రెస కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాబోపు స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోరకు కృషి చెయాలన్నారు.

పార్టీలో చెరిన వారిలో మాజీ ఉపసర్పంచ్ శోభన్,మరియు గజేంధర్,సాజి ద్,ము క్తార్ ,దామోధర్ తదితరలు చెరాలు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కన్నే సురేంధర్,మంల అధ్యక్షుడు స్వామి,జిల్లా ప్రధాన కార్య దర్శి రమేష్,పర్స అనంతరావ్,రాజు,చిన్నా తదితరులు పాల్గొన్నారు.

జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

ప్రజాపక్షం/ఎడపల్లి:నిజామాబాద్ జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు బిల్లా రామ్మోహన్ జన్మదిన వేడుకలను ఎడపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో కాంగ్రెస్ శ్రేణులు అత్యంత ఘనంగా నిర్వ హించాయి. ఈ సందర్భంగా పలు కార్యక్రమాలు చేపట్టారు. జాన్కంపేట్ గ్రామ శివారులోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో బిల్లా రామ్మోహన్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ పూజలలో పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎడపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు నిర్వహించిన కార్యక్రమంలో బిల్లా రామ్మోహన్ తన జన్మదిన కేక్ ను కట్ చేశారు. అనంతరం ఎడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పులి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో మరో సారి వేడుకలు నిర్వహించారు. మంగళ్‌పహాడ్ గ్రామంలో యూత్ కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠ శాలలో కేక్ కట్ చేసి విద్యార్థులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు శుభాకాం క్షలు తెలుపుతూ, బిల్లా రామ్మోహన్ జన్మదినాన్ని సామా జిక సేవతో కలిపి నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని బిల్లా రామ్మోహన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

తీజ్ పండగ వేడుకలు

ప్రజాపక్షం/ధర్పల్లి:మండలంలోని సల్పబండా తండాలో తీజ్ వేడుకలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. పెళ్లి కానీ యువతులు బుట్టలలో మట్టిని తెచ్చి గోధుమ విత్త నాలు పోస్తారు. 9 రోజుల పాటు యువతులు ఉపవాస దీక్ష నియమ నిష్టలతో మొలకెత్తిన నారుకు నీళ్లు పోస్తారు. 9 రోజుల తర్వాత జగదాంబ ఆలయంలో దర్శనం చేసు కుని గిరిజనులు ప్రత్యేక పూజలు చేస్తారు. గిరిజనుల పండ గలకు ప్రభుత్వ సెలవు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మొలకెత్తిన నారును చెరువులో నిమజ్జనం చేస్తారు. కార్యక్రమంలో శంకర్, కార్బరీ బద్య, గ్రామ కమిటీ చైర్మన్ శర్మన్ కమిటీ సభ్యులు మోతిలాబ్, మహి ళలు, యువత పాల్గొన్నారు.

ప్రజావాణికి 112 దరఖాస్తులు

ప్రజాపక్షం/నిజామాబాద్ :ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యత నిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ కిర ణ్‌కుమార్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాల యాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహిం చిన ప్రజావాణి కార్యక్రమానికి 112 ఫిర్యాదులు అందాయి,. జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్య లను అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్‌తో పాటు ట్రేనీ కలెక్టర్ చింగ్తి యాన్ మావీ, డిఆర్‌డిఒ సాయగౌడ్,డిపిఒ శ్రీనివాస్, మెప్మా పిడి రాజేందర్, ఎసిపి రాజేశ్వర్‌రావులకు అర్జీలు సమర్పించారు. కాగా ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జ రుపుతూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులకుసూచించారు. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కెజిబివి నాన్ టీచింగ్ వర్కర్లకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి

ప్రజాపక్షం/మాక్లూర్:టియుసిఐ ఆధ్వర్యంలో 31న జరిగే ఛలో కలెక్టరేట్ కరపత్రాలను మాక్లూర్ కెజిబివివద్ద ఆవిష్కరించామ న్నారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కెజిబివిల్లో నాన్ టీచింగ్ వర్కర్లకు కనీస వేతనాలు అమలు కావటం లేదన్నారు. పని భారం విపరీతంగా పెరిగిందన్నారు. రిటైరైన కార్మి కులకు గ్రాట్యూటీ చెల్లింపులు ఏలవన్నారు. విద్యార్థుల సంఖ్య పెరు గుతుంటే సిబ్బంది సంఖ్య తగ్గుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాలేజీలుగా అప్‌గ్రేడ్ అయిన కొత్తగా మంజూరైనకెజిబివిలకు తగిన సిబ్బందిని నియమించలేదన్నారు. 31న టియుసిఐ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. ఈ ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిబ్బంది మోతి, రమ, శారద, సువర్ణ, శారదమ్మ, విజయమ్మ, ఆండాలు, చంద్రకళ, విమల, నిర్మల, రజిత పాల్గొన్నారు.

వినాయక చవితికి డిజె సౌండ్‌లు ఏర్పాటు చేయొద్దు

ప్రజాపక్షం/ఆర్మూర్ :మునిసిపల్ పట్టణ కేంద్రంలోని పోలీసుస్టే షన్ ఆవరణలో సోమవారం ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ ఆధ్వ ర్యంలో డిజె సౌండ్ సిస్టం యజమానులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలకు డిజె సౌండ్ సిస్టంలను జిల్లా పోలీసు కమిషనర్ సాయిచైతన్య ఆదేశాల మేరకు నడపరాదని వారు తెలిపారు. వినా యక మండపాలు ఏర్పాటు చేసేవారు మీకేమైనా అడ్వాన్సుగా బుకింగ్ చేసుకుంటే వాటిని వెంటనే రద్దుచేసుకోవాలని లేనియెడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన ఒక ప్రకటనలో తెలి పారు. వినాయక చవితి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించాలి, కానీ అధిక ధ్వని డిజె సౌండ్ సిస్టం ఏర్పాటు చేసి వృద్ధులకు, ఇతరు లకు విఘాతం కల్పించకూడదని ఎస్‌హెచ్‌వో తెలిపారు.

ఎఐబిఎస్ఎస్ మండల అధ్యక్షుడిగా లక్ష్మణ్‌నాయక్

ప్రజాపక్షం/పిట్లం:పిట్లం మండల ఆలిండియా బంజారా సేవాసంఘ్(ఎఐబిఎస్ఎస్) అధ్యక్షుడిగా నేనావత్ లక్ష్మ ణ్‌నాయక్ ఎన్నికయ్యారు. ఎఐబిఎస్ఎస్ పిట్లం మండల నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శి కాట్రోత్ చందర్‌నాయక్, ఉపాధ్యక్షుడు లకావత్ గోపాల్ నాయక్, దేగావత్ గోపాల్ నాయక్, సహాయక కార్యదర్శులు నునావత్ సరిచంద్‌నాయక్, నునావత్ రవీంధర్ నాయక్, కోశాధికారి నునావత్ మారుతినాయక్, గౌరవ అధ్యక్షుడు మెగావత్ రవీంధర్ నాయక్, సలహాదారులు దెగావత్ జైపాల్‌నాయక్, ఎన్నికల అధికారిగా రాష్ట్ర అడ్వైజర్ వ్యవహరించగా, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

బైక్,ఆటో ఢీ

ప్రజాపక్షం/బైంసా :దేగాం గ్రామ పరిసర ప్రాంతంలో మరో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది.ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మరో వ్యక్తిని కబలించింది.ఇక్కడి ప్రాంతంలో వరుసగా చోటు చేసుకుంటున్న రోడ్డు ప్రమాదాలతో ఇటీవలనే ఐదుగురికి పైగా మృత్యువాత పడగా,పది మందికి పైగా తీవ్ర గాయాల పాలై ఆసుపత్రుల్లో చికిత్సలు పొందుతున్నారు.ఆదివారం రాత్రి నిజామాబాద్ నుంచి బైంసా వైపు తన ద్విచక్రవాహనంపై వస్తున్న గర్కే ప్రవీణ్ (32) బైంసా నుంచి బాసర వైపు వెళ్తున్న ఆటో దేగాంసరస్వతీ మార్గ మధ్యంలో ఎదురెదురుగా ఢీ కొట్టుకోవడంతో ఘటన చోటు చేసుకుంది.ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ గర్కే ప్రవీణ్ ఘటన స్థలిలోనే దుర్మరణం పాలయ్యాడు.కుబీర్ మండలంలోని గోడాపూర్ గ్రామానికి చెందిన గర్కే ప్రవీణ్ బైంసాలో నివాసముంటూ ప్రైవేటు ఉద్యోగం నిర్వహిస్తున్నాడు.మృతుడు ప్రవీణ్ కు భార్యతో పాటు ఏడు సంవత్సరాలలోపు ఇద్దరు కుమారైలు ఉన్నారు.కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాట్లు బైంసా రూరల్ ఎస్సై శంకర్ తెలిపారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించండి

ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :మ ధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే విడుదల చేయాలని కోరుతూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ గత 10 నెలలుగా కార్మికులకు బిల్లులు రాకపోవడంతో అప్పులు చేసి మధ్యాహ్న భోజన నిర్వహణ చేస్తూ తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని, కొత్త మెనూకి తగిన అదనపు నిధులు మంజూరు చేయాలని, మధ్యాహ్న భోజన పథక ప్రైవేటీకరణను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ముంజం శ్రీనివాస్, ఆసంద్, దినకర్ సహా మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

దేశానికి గ్రామపంచాయతీలే పట్టుకొమ్మలు..

ప్రజాపక్షం/నేరడిగొండ :బోథ్ నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఇంచార్జ్ ఆడే గజేందర్,ఆధ్వర్యంలో నేరడిగొండ మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ రాష్ట్ర ఇంచార్జ్ సుభాష్ యాకర్,పాల్గొని మాట్లాడుతూ ముఖ్యంగా గ్రామాలలో రాజీవ్ పంచాయతీరాజ్ సంఘటన ద్వారా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలని తద్వారా కాంగ్రెస్ పార్టీబలోపేతం అవుతు ందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క నాయకుడు పాటించాలని వారి వారి పని విధానంలో ఉన్న ఫలితాలని పార్టీ క చ్చితంగా గుర్తించి తగిన ప్రాధాన్యత ఇస్తుందని ఎవ్వరు కూడా అధైర్య పడకుండా పార్టీ కోసం పని చేయాలని పి లుపునిచ్చారు.ఈ సందర్భంగా రాజీవ్ సంఘటనలో మ ండల కన్వీనర్లుగా బాధ్యులుగా నూతనంగా ఎన్నుకుంటామని ఆసక్తి గల నాయకులను బాధ్యులుగా నియమిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి,సద్దాం,ఆడే వసంతరావు, నియోజకవర్గం మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ..

ప్రజాపక్షం/తానూర్ :ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ అన్నారు.శ్రావణ మాసం తొలి సోమవారం రోజున మండలంలోని బోరెగాం, గ్రామంలో ప్రసిద్ధి గాంచిన బాలాజీ గుట్ట మందిరన్ని అయన దర్శించుకున్నారు.ఆయన మేన అల్లుడు శివాజీ పటేల్ నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలతో పాల్గొన్నారు.ఆలయ కమిటీ వారు వారికి సాదరంగా ఆహ్వానం పలికారు.ఆలయం లోపల అర్చకులు నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ప్రజలు దత్తాత్రేయ,బాలజీ స్వామి వారి ఆశీస్సులతో సకాలంలో వర్షాలు కురిసి సమృద్ధిగా పంటలు పండాలని ప్రజలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల బిజెపి అధ్యక్షుడు చిన్నరెడ్డి,తాడేవార్ సాయినాథ్,మాజీ సర్పంచ్ గోప సాయినాథ్,శివాజీ రావ్ పటేల్,కామలాకర్,చక్రధర్ పటేల్,వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు,నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

బ్రిడ్జిని పరిశీలించిన ఎమ్మెల్యే పవార్

తానూర్:మండలంలోని ఝరి(బి) గ్రామ బ్రిడ్జిను సోమవారం స్థానిక ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పరిశీలించారు.అనంతరం గ్రామస్తులు బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ఆయనకు వినతి పత్రాన్ని అందించారు.తమ గ్రామానికి చిన్న వంతెన ఉండడం ద్వారా కొద్దిపాటి వర్షాలకు,రాకపోకలకు ఇబ్బంది అవుతుందని,గత నాలుగు రోజుల నుండి భారీ వర్షాలు కురుస్తున్న వర్షానికి బ్రిడ్జ్ పొంగి పోర్లడంతో గ్రామస్తులకు,ఉపాధ్యాయులకు,అత్యవసర పరిస్థితుల్లో కూడా ఎటు వెళ్లడానికి వీలు ఉండదు.కావున దయచేసి బ్రిడ్జి నిర్మాణం,బీటీ రోడ్డు వెంటనే అమలు చేయాలని గ్రామస్తులు కోరారు.ఎమ్మెల్యే వెంటా మండల బీజేపీ నాయకులు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

ఝరి వంతెన నిర్మాణానికి అంచనాలు తయారు చేయండి.. అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే రామారావు పటేల్..

బైంసా :భారీ వర్షాలకు ఝరీ వంతెన మునిగి రాకపోకలకు ఇబ్బందులు కలగడం తో వంతెన నిర్మాణానికి అంచనాలు తయారు చేయాలని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అధికారులను అదేశించారు.ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఝరీ గ్రామస్తులు ఇబ్బందులు పడడం తో వంతెన వద్దకు చేరుకొని అధికారులకు పలు సూచనలు ఇచ్చారు.త్వరలో సంబంధిత ఇచ్చారు.త్వరలో సంబంధిత శాఖ మంత్రి వద్దకు వెళ్లి సమస్యను ఫరిష్కరిస్తానన్నారు.గ్రామస్తులతో కలిసి మంత్రి వద్దకు వెళ్ళానున్నట్లు చెప్పారు.నాలుగు రోజుల్లో ఎస్టిమేట్ వేసి ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.గత పది సంవత్సరాలు గా సమస్యను ఫరిష్కరించని పాలకులు ఇప్పుడు వంతెనకు నిధులు మంజూరు చేయిస్తానని చెప్పడం విడ్డురంగా ఉందన్నారు.గతంలో పదేళ్ల పాటు ఉన్న పాలకులు సమస్యలను ఎందుకో పరిష్కరించలేదో సమాధానం చెప్పాలన్నారు.

బాలశక్తి కార్యక్రమంలో భాగంగా

విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన..

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన బాలశక్తి కార్యక్రమం కింద సోమవారం నిర్మల్ పట్టణంలోని ఈద్గామ్ చౌరస్తాలోని ప్రభుత్వ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఆర్థిక సాక్షరతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీరామ్ గోపాల్ మాట్లాడుతూ,రాష్ట్రంలోనే మొదటిసారిగా నిర్మల్ జిల్లాలో బాలశక్తి కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టడం గర్వకారణమన్నారు.ప్రతి విద్యార్థికి బ్యాంకింగ్ పద్ధతులు,ఆర్థిక నైపుణ్యాలపై అవగాహన అవసరం అని తెలిపారు.నేటి డిజిటల్ యుగంలో సైబర్ మోసాల ప్రబల నేపథ్యంలో ఆర్థిక జాగ్రత్తలపై విద్యార్థులు,వారి కుటుంబ సభ్యులు అప్పమత్తంగాఉండాలని సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు బార్టర్ వ్యవస్థ నుండి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పాటుకు దారితీసిన పరిణామాలపై,ఆర్బీఐ పాత్ర,బ్యాంకుల జాతీయీకరణ అవసరం వంటి అంశాలపై సమగ్ర సమాచారం అందించారు.అలాగే,సేవింగ్స్ అకౌంట్లు(ఎస్బి),రికరింగ్ డిపాజిట్ (ఆర్డి),టర్మ్ డిపాజిట్(టిడిఆర్),కరెంట్ అకౌంట్లు(సిఏ)వంటి ఖాతాల రకాలపై వివరించారు.బ్యాంకు కస్టమర్,నాన్ కస్టమర్ మధ్య తేడాలు,బ్యాంకింగ్ సేవలపై స్పష్టతనిచ్చారు.చెక్కుల జాగ్రత్తలు,రుణాల వర్గీకరణ,మూడవ పార్టీకి చెక్కు లిచ్చే విషయాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,బేరర్,అర్డర్,స్టేల్,అవుటొడేటెడ్, చెక్కుల విషయాలను వివరించారు.భద్రతలో కూడిన రుణాల (హోం,గోల్డ్,బిజినెస్,ఎడ్యుకేషన్)భద్రత లేని వ్యక్తిగత రుణాల మధ్య తేడాలపై అవగాహన కల్పించారు.అలాగే,ఆర్థిక విధానాలు,డిజిటల్ లావాదేవీలు,రిజర్వ్ బ్యాంక్ విధానాలు(మానిటరీ పాలీ,క్రెడిట్ పాలసీ,సిఆర్ఆర్,ఎస్ఎల్ఆర్,రెపోరేట్,రివర్స్ రెపో రేట్) క్యాసా డిపాజిట్లు,వడ్డీ రేట్లు తదితర అంశాలపై విద్యార్థులకు వివరించారు.సైబర్ భద్రత నేపథ్యంలో ఓటీపీ,నెట్ బ్యాంకింగ్ పాస్‌వర్డ్,సీవీవీ నంబర్లు ఇతరులతో పంచుకోవద్దని,సైబర్ మోసాల నుంచి ఎలా కాపాడుకోవాలో సూచనలు అందించారు.ఎన్ఇఎఫ్‌టి,ఆర్‌టిజిఎస్,ఐయంపిఎస్,లావాదేవీలను వివరించారు.విద్యార్థులు ఆసక్తితో పాల్గొన్ని ప్రశ్నలు అడిగి తగిన జ్ఞానం సంపాదించారు.ఈ కార్యక్రమంలో డిటిడిఓ అంబాజీ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.